

వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

సోమవారం 4, నవంబర్ 2024 16 పేజీలు


## కాసుల కోసం కానిస్టేబుళ్ల కయ్యం?

లంచం సొమ్ము కోసం ఠాణాలోనే బాహాబాహి

వాటాలు కుదరక డిష్యుం డిష్యుం

ఖాకీల నడుమ చిచ్చు పెట్టిన వెయ్యి రూపాయలు




14లో..

# వరంగల్‌ను రెండో రాజధానిగా అభివృద్ధి చేసేందుకు చర్యలు



రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

హనుమకొండ బ్యూరో, ప్రభాతవార్త : వరంగల్ మహానగరాన్ని రెండవ రాజధానిగా అభివృద్ధి చేయుటకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఆదివారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, నగర మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలు కేఆర్.నాగరాజు, నాయిని రాజేందర్‌రెడ్డి, వరంగల్ జిల్లా కలెక్టర్లు డాక్టర్ సత్యశారద, పి.ప్రావిణ్యలతో కలిసి వరంగల్ నగరంలోని భద్రకాళి బండ్ సుందరీకరణ పనులను, భద్రకాళి చెరువు బొంది వాగు వరద నివారణ పనులను, నిర్మిస్తున్న భద్రకాళి మాడ వీధులను పరిశీలించి పనులలో వేగం పెంచి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

2 లో..

# ఝాన్సీరెడ్డిని పరామర్శించిన సీఎం రేవంత్‌రెడ్డి



పాలకుర్తి, ప్రభాతవార్త : పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి గతనెల 3న మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణంలో ఓ షాపింగ్ మాల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనడంతో ప్రమాదవశాత్తు వేదిక కూలి కాలువిరిగి తీవ్రంగా గాయాలయ్యాయి. ఈసందర్భంగా హైదరాబాద్‌లోని ఆస్పత్రిలో చికిత్స పొందిన అనంతరం బంజారాహిల్స్‌లో తన స్వగృహంలో విశ్రాంతి పొందుతున్న ఝాన్సీ రెడ్డిని సీఎం రేవంత్‌రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, హైదరబాద్ డీసీసీ అధ్యక్షులు రోహిన్ రెడ్డి వారి స్వగృహానికి వెళ్లి పరామర్శించారు.

16లో..

# ధాన్యం అక్రమ అమ్మకాలపై నిఘా సంస్థల ఆరా..?



కత్తిగూడెం ధాన్యం కొనుగోలు కేంద్రంలో

ధాన్యం విక్రయాలు జరిపిన వ్యాపారస్తులపై నిఘా సంస్థల దృష్టి...

సొసైటీ డైరెక్టర్ కుటుంబ సభ్యుల బ్యాంకు ఖాతాలలో అత్యధికంగా లావాదేవీలు జరిగినట్టు

కూపీ లాగుతునట్టు వినికిడి...?

సహకార సంఘం ఎన్నికల్లో పావులుగా వాడుకున్నారే తప్ప స్థానిక రైతులకు సొసైటీ డైరెక్టర్ ఎటువంటి లబ్ధి చేకూర్చలేదని ఆరోపణలు...?

ములుగు జిల్లా క్రైమ్ ప్రభాత వార్త: ఏజెన్సీ ప్రాంతంలో సన్న,చిన్న కారు రైతులతో, గిరిజన రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర అందక ఆర్థిక దోపిడీకి గురవుతున్నారనే విషయంపై పె(గ)ద్దల చెరలో సహకారం... అనే కథనం పై జిల్లా కలెక్టర్ స్పందించి జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారిని విచారణకు ఆదేశించిన విషయం పాఠకులకు విధితమే...ప్రతి రైతుకు మద్దతు ధర దక్కాలని సదుద్దేశంతో ప్రతి సంవత్సరం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని రకాల పంటలకు, కొన్ని ప్రామాణికాలు రూపొందించి, వాటి ప్రకారం సరుకు విక్రయిస్తే మద్దతు ధర దక్కే విధంగా రైతులను ప్రోత్సహిస్తుంది.

2 లో..

# వరంగల్‌ను రెండో రాజధానిగా అభివృద్ధి చేసేందుకు చర్యలు

మొదటిపేజీ తరువాయి

భద్రకాళి చెరువు బొందివాగు వరద నివారణకు ప్రభుత్వం రూ.158 కోట్లు మంజూరు చేసిందని, బొంగువాగు నాలా, భద్రకాళి నాలా, భద్రకాళి క్యాచ్మెంట్ ఏరియాలలో చేపట్టే వరద నివారణకు సంబంధించిన అభివృద్ధి పనుల మ్యాప్‌ను మంత్రి పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకుని సమర్ధవంతంగా ఆయా పనులు నిర్వహించేందుకు మంత్రి తగు సూచనలు చేశారు. భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ క్రీస్తుపూర్వం 600 ఏళ్ల క్రింద నిర్మించిన అమ్మవారి దేవాలయానికి ఒక ప్రత్యేకమైన చరిత్ర ఉందని, ఉమ్మడి కరీంనగర్, ఖమ్మం, ఉమ్మడి నిజామాబాద్, ఉమ్మడి మెదక్ జిల్లాల నుండి భక్తులు వస్తారని, ఈ ఆలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారధ్యంలో హైదరాబాద్ తరువాత వరంగల్ పట్టణంలో అన్ని రకాల మౌళిక సదుపాయాలు కల్పించి రెండవ రాజధానిగా అభివృద్ధి చేయడానికి ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. వరంగల్ సమగ్రాభివృద్ధి చర్యల్లో భాగంగా భక్తుల అభిరుచికి అనుగుణంగా భద్రకాళి ఆలయం, మాడ వీధులను ఆగమ శాస్త్రం ప్రకారం అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఆలయాన్ని ఆనుకొని ఉన్న చెరువును అబివృద్ధి చేయడానికి పరిశీలించడం జరిగిందని, సుమారఉ 380 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న చెరువు పూడిక పేరుకుపోయి చెరువులోతు తగ్గి సమాంతరంగా మారడం కారణంగా నీరు నిలువ తగ్గిపోయిందని, వెంటనే చెరువు పూడికతీతకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించడం జరిగిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నుండి అనుమతులు వచ్చిన వెంటనే వరంగల్ ప్రాంతవాసులకు ఎయిర్‌పోర్ట్ సేవలు అందుబాటులోకి తీసుకరానున్నట్లు తెలిపారు. ఓఆర్ఆర్ ఇన్నర్ రింగ్‌రోడ్డు ఏర్పాటులతో పాటు రాబోయే 30 సంవత్సరాల వరకు నగర ప్రజలకు అవసరమగు మౌళిక వసతులు, అండర్‌డ్రైనేజీ, ఎలక్ట్రిఫికేషన్ తదితర మౌళిక వసతులు కల్పించుటకు ప్రణాళికలు తయారు చేయడం జరిగిందని తెలిపారు. త్వరలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కాళోజీ నారాయణరావు కళాక్షేత్రాన్ని, పట్టణానికి సంబంధించిన మౌళిక వసతుల అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నారని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. భద్రకాళి చెరువు కబ్జా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, సర్వే చేయించి అక్రమ నిర్మాణాలను తొలగిస్తామని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ అదనపు కలెక్టర్ విజయలక్ష్మీ, ఇరిగేషన్ ఎస్‌ఈ వెంకటేశ్వర్లు, కుడా పీఓ అజిత్‌రెడ్డి, జిడబ్ల్యుఎంసీ ఎస్‌ఈ ప్రవీణ్‌చంద్ర, ఈఈలు భీంరావు, సంతోష్‌బాబు, సీతారాం, ఇరిగేషన్, కుడా, జీడబ్ల్యుఎంసీ, రెవెన్యూ శాఖల అదికారులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం అక్రమ అమ్మకాలపై...
# నిఘా సంస్థల ఆరా...!



మొదటిపేజీ తరువాయి

ఇదే కోవలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసి రైతులనుండి ధాన్యం కొనుగోలు చేసి వారికి మద్దతు ధర చెల్లించి రైతుకు ఆర్థిక భరోసా కలిగిస్తుంది. ఈ అవకాశాన్ని కొందరు ఎరువులు పురుగు మందుల షాపుల విక్రయదారులు తమకు అనుకూలంగా మలుచుకొని వారు రైతుల నుండి తక్కువ ధరకు కొనుగోలు చేసిన ధాన్యమును సహకార సంఘంలో మద్దతు ధరకే విక్రయించి అధిక లబ్ధి పొందుతున్నారనే విషయం వార్త దినపత్రిక బయటపెట్టిన కథనాలతో వ్యాపారస్తులు ఉక్కిరిబిక్కిరయ్యారు. ఈ క్రమంలో స్థానిక రైతులు మద్దతు ధర లభించక ఆర్థికంగా వెనక పడుతున్నారనే విషయం అధికారుల నివేదిక ఆధారంగా వెల్లడైంది. ఏజెన్సీ ప్రాంతంలో అమాయక సన్న,చిన్నకారు రైతులకు స్థానిక సొసైటీ డైరెక్టర్ కానీ,ఇతరులు కానీ సహకార సంఘం ఎన్నికల అప్పుడే వారిని తమ అవసరం కోసం వినియోగించుకున్నారు. కానీ పిఏసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రం గురించి , సహకార సంఘం వల్ల కలిగే లబ్ది గురించి, బంగారంపై ఇచ్చే రుణాలు గురించి , పట్టా భూములపై ఇచ్చే రుణాలు , పోడు పట్టా భూములపై రుణాలు ఇచ్చే విషయం గాని తమకు ఎవరు తెలపకపోవడంతో తీవ్రంగా నష్టపోతున్నామనే ఆవేదనలో రైతులు ఉన్నారు.

**ధాన్యం దందాపై నిఘా సంస్థలు ఆరా...**

**కత్తిగూడెం పిఏసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రంలో**

2019 ఖరీఫ్ నుండి 2024 రబీ వరకు జరిగిన అమ్మకాలపై నిఘా సంస్థలు ఆరా తీస్తున్నట్టు సమాచారం. ఈ ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఎరువుల షాపుల యజమానులతో సొసైటీ డైరెక్టర్ కుమ్మక్కై పెద్ద ఎత్తున వారి నుండి ధాన్యం కొనుగోలు చేసి పిఏసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రంలో విక్రయించినట్లు ఇప్పటికే ఉన్నతాధికారుల నివేదిక ఆధారంగా గుర్తించారని తెలుస్తోంది ....వివిధ ప్రాంతాలలో ఉండి కత్తిగూడెం పిఏసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యం విక్రయించిన బ్రోకర్లకు సంబంధించి మరింత సమాచారం సేకరించే పనిలో నిఘా వర్గాలు ఇప్పటికే నిమగ్నం అయి ఉన్నాయి. మిరప సాగు చేస్తున్న మెట్ట భూముల పట్టా పుస్తకాలు ఆసరాగా పెట్టి ఆ భూములలో ధాన్యం పండించినట్టుగా ధాన్యం విక్రయాలు జరిపినట్టు తెలిసింది. పిఏసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యం విక్రయించిన ఎరువులు పురుగుమందుల షాపుల బ్రోకర్ల బ్యాంకు ఖాతాల లావాదేవీల పై ఆరా తీస్తున్నట్టు విశ్వసనీయ సమాచారం...

**సొసైటీ డైరెక్టర్ వ్యవహార శైలి పై తీవ్ర విమర్శలు...?**

సహకార సంఘం ఎన్నికల సమయం లో స్థానిక రైతుల సహకారం పొంది గెలుపొందారు. కానీ ఏనాడు కూడా కత్తిగూడెం పిఏసిఎస్ పరిధిలో ఉన్న రైతులకు సహకార సంఘం నుండి ఎటువంటి లబ్ధి స్థానిక రైతులు పొందలేదని వారు ఆవేదన చెందుతున్నారు. సహకార సంఘం వలన రైతులకు కలిగే మెరుగైన ప్రయోజనాలను స్థానిక రైతుల దృష్టికి తీసుకురావడంలో నిర్లక్ష్యం వహించి, తమ స్వార్థం కోసమే కత్తిగూడెం పిఏసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వాడుకున్నారనే ఆరోపణలు బలంగా ఉన్నాయి. కత్తిగూడెం పిఏసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రంను ఎరువులు,పురుగు మందుల విక్రయదారులకు రాసిచ్చారా...? అనే స్థానిక రైతుల ప్రశ్నకు సమాధానంగా జిల్లా ఉన్నతాధికారులు,నిఘా సంస్థలు ఇచ్చే రిపోర్టు ఆధారంగా చర్యలు తీసుకోనున్నట్లు గా సమాచారం.

# స్వచ్ఛంద సంస్థల సేవలు అభినందనీయం

**బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ**

**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్03:**

పినపాక ఏజెన్సీ ప్రాంతంలో అనేక మంది సామాజిక కార్యకర్తలుగా, సేవకులుగా స్వచ్ఛంద సంస్థలను నడిపిస్తూ నిర్వహిస్తున్న సామాజిక సేవలు అభినందనీయమని బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ అన్నారు. ఆయన ఆదివారం మణుగూరుమండల సంతోష్‌నగర్‌గ్రామంలోని శ్రీవిద్యాభాస్య పాఠశాల నిర్వహకుల ఆధ్వర్యంలో సేవారత్న జాతీయ అవార్డు అందుకున్న ఎస్‌డీ నాసర్‌పాషాకు నిర్వహించిన అభినందన సభలో పాల్గొని మాట్లాడారు. పురస్కారం వ్యక్తి బాధ్యతలను మరింతగా పెంచుతుందన్నారు. అనంతరం అయితం రాజు యాదగిరి,లక్ష్మీ దంపతుల ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కూల్ యూనిఫాం అందజేశారు. తొలుత పలువరు సేవారత్న జాతీయ అవార్డు అందుకున్న ఎస్‌డీ నాసర్‌పాషాకు పుష్పగుచ్చాలు అందజేసి శాలువాలతో సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బహుజన సాహిత్య అకాడమీ జిల్లా అధ్యక్షురాలు నల్లా జ్యోతి, పాఠశాల నిర్వహకులు జగన్మోహన్‌రెడ్డి, కొడిపెల్లి శ్రీలత, వి. వెంకటరత్న, షాబుద్దీన్, మంగీలాల్, శివరామకృష్ణ, చంద్రమోహన్, షాకీరా, షహనాజ్, మెహరాజ్ తదితరులు పాల్గొన్నారు

# అమరుల ఆశయ సాధనకు కృషి చేద్దాం

**జూలూరుపాడు, నవంబర్ 3 - ప్రభాతవార్త:**

మండంలోని అన్నారుపాడు గ్రామంలో సీపీఐఎంఎల్ మాస్‌లైన్ ప్రజా పంథా మండల కమిటీ ఆద్వర్యంలో అమరవీరుల సంస్మరణ సభ కామ్రేడ్ బానోత్ వీరు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంథా మండల కార్యదర్శి బానోత్ ధర్మ మాట్లాడుతూ... భూమి భుక్తి ఈ దేశ విముక్తికై భారత విప్లవ ఉద్యమంలో అనేకమంది విప్లవకారులు అమరులైనారని అన్నారు.

అమరవీరుల ఆశయ సాధనలో ప్రతీ ఒక్కరూ ప్రతిజ్ఞబూని ఉద్యమంలో పాల్గొనాలని అన్నారు. ఈ దేశంలో రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రభుత్వాలు నిలదీస్తూ పోరాడాలని కమ్యూనిస్టు విప్లవకారులుగా ప్రతినిత్యం ప్రజల్లో అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలపై ఉద్యమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ధన్వంతరావు, వీరన్న, జగదీష్, చందు, నరేష్, సుజాత, కల్యాణ్, బీమా, భోజ్యా పాల్గొన్నారు.

# రఘునాథపాలెంకు మహర్దశ

**రఘునాథపాలెం నుంచి బూడిదంపాడు నాలుగులైన్లుగా విస్తరణ**

**మంత్రి తుమ్మల కృషితో రూ.38కోట్లతో నిధులు మంజూరు**

**మిగతా పనులకు రూ.40కోట్లతో ప్రతిపాదనలు**

**రెండు జిల్లాల నడుమ లింక్ రోడ్డు అభివృద్ధి**

రఘునాథపాలెం, ప్రభాతవార్త:



ఖమ్మం-ఇల్లెందు ప్రధాన రహదారికి మహర్దశ పడుతోంది. రఘునాథపాలెం నుంచి బూడిదంపాడు వరకు నాలుగు లైన్లుగా విస్తరణ, డివైడర్ల నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. రూ.38కోట్ల నిధులతో చేపడుతున్న ఈ పనులకు కొన్నాళ్ల క్రితం రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శంకుస్థాపన చేయగా, ఇటీవలే రోడ్డు విస్తరణకు అడ్డుగా ఉన్న చెట్లను తొలగించారు. ఖమ్మం నుంచి రోడ్డును విస్తరిస్తూ మూడు విడతల్లో రఘునాథపాలెం వరకు పూర్తి చేశారు. తాజాగా రఘునాదపాలెం నుంచి మరో 6.5కి.మీ మేర రోడ్డు విస్తరణ, డివైడర్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ప్రస్తుతం కేటాయించిన నిధులు బూడిదంపాడు సమీపం వరకు సరిపోతుండగా ఖమ్మం నియోజకవర్గం పరిధిలోనే మరో 2కి.మీ మేర నిర్మాణానికి నిధులు కేటాయించాల్సి ఉంది.

**మిగతా పనులకు కూడా ...**

ఖమ్మం నియోజకవర్గంలో మిగిలిన 2కి.మీతో పాటు ఇల్లెందు నియోజకవర్గ పరిధి లింగాల క్రాస్ వరకు మిగిలిన రహదారిని నాలుగులైన్లుగా విస్తరించేందుకు సుమారు రూ.40కోట్లతో అధికారులు ప్రతిపాదనలు పంపినట్లు తెలిసింది. ఈ నిధులు కూడా మంజూరైతే ఇల్లెందు - ఖమ్మం మద్య ట్రాఫిక్ ఇక్కట్లు తీరనున్నాయి.

**- నానాటికీ పెరుగుతున్న రద్దీ -**

ఈ రహదారిలో నిత్యం వందలాదిగా బస్సులు, లారీలు, ఆటోలు,కార్లు, ట్రాక్టర్లు రాకపోకలు సాగిస్తున్నాయి. వీటికి తోడు ఇల్లెందులో ఉత్పత్తి అయ్యే బొగ్గును లారీల ద్వారా తరలించేది ఈ రహదారి మీదుగానే కావడంతో రద్దీగానే ఉంటోంది. అంతేకాక ప్రతి బుధవారం కామేపల్లి మండలం పండితాపురం వద్ద జరిగే సంతకు వేలాదిగా జనం హాజరవుతుండడంతో తరచుగా ట్రాఫిక్ ఇక్కట్లు ఎదురవుతున్నాయి. మరోపక్క రఘునాథపాలెంలో విత్తన గిడ్డంగి, గోదాంలు ఉండటం, త్వరలోనే సమీకృత గురుకుల పాఠశాల, స్వామినారాయణ్ పాఠశాలలు నిర్మించనున్నారు.

ఫలితంగా రద్దీ మరింత పెరుగుతోంది. అయితే నాలుగు లైన్లుగా ఉన్నంత వరకు ప్రయాణం సాఫీగా సాగుతున్నా డబుల్‌రోడ్డు ప్రాంతంలో ట్రాఫిక్ సమస్యతో పాటు తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రస్తుతం రహదారిని విస్తరిస్తుండడం మిగిలిన ప్రాంతంలోనూ విస్తరణకు ప్రతిపాదనలు రూపొందించడంతో సమస్యలు తగ్గి రెండు జిల్లాల నడుమ లింక్ రోడ్డు అభివృద్ధి చెందనుంది.

**- రఘునాథపాలెం హబ్ -**

ఆనాడు అధిక శాతం గిరిజన తండాలు అర్బన్ మండలంలో ఉండడంతో పైసా నిధులు వచ్చేవికావు. ఖానాపురం పంచాయితీకి అధిక శాతం నిధులు కేటాయించబడేవి. ఆ తరుణంలో ప్రస్తుత వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక రఘునాథపాలెం మండలం తేవడంతో అంచలంచెలుగా రఘునాథపాలెం మండలం అభివృద్ధి చెందుతూ వచ్చింది. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పదవి రాకముందు మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అదే స్థాయిలో మండలానికి రూపురేఖలు తెచ్చారు. ఆనాడు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాండురంగాపురం నుంచి కోయచలక క్రాస్‌రోడ్ వరకు ఫోర్‌వే రోడ్డు చేపట్టారు.

మంత్రి అజయ్‌కుమార్ తొమ్మిదేళ్ల సమయంలో పలు అభివృద్ధి పనులు చేపట్టారు. అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆగిపోయిన ఫోర్‌వే రోడ్డుకు రూ.38కోట్లు కేటాయించడంతో రఘునాథపాలెం ప్రజల ఆశ నెరవేరిందని మాజీ మార్కెట్ చైర్మన్ మానుకొండ రాధాకిషోర్, రేగులచలక కాంగ్రెస్ నాయకులు ఎడ్లపల్లి సత్యం, మంచుకొండ కాంగ్రెస్ నాయకులు దీప్లానాయక్, వి.వెంకటాయపాలెం మాజీ ఎంపిటిసి హనుమంతరావు, దుంపటి నగేష్,కరుణాకర్ రెడ్డి, బోయినపల్లి లక్ష్మణ్, ఈర్లపూడి మాజీ సర్పంచ్ దేవిసింగ్, బాలాజీ, బానోతు రాంమూర్తి, కాంగ్రెస్ నాయకులు మంత్రి తుమ్మలకు అభినందనలు తెలిపారు.

# మతోన్మాద ఫాసిస్టు పాలకులకు ప్రజా ఉద్యమాలే ప్రత్యామ్నాయం

**-ఎంసిపిఐ(యు) జిల్లా**

**కార్యదర్శి పెద్దారపు రమేష్**

*నర్సంపేట, నవంబర్ 3, ప్రభాతవార్త*

దేశంలో పెరిగిపోతున్న మతోన్మాద నియంతృత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎదుర్కోవాలంటే కమ్యూనిస్టు వామపక్ష సామాజిక శక్తులు ఐక్యంగా బలమైన ప్రజా ఉద్యమాలను చేపట్టాలని అందుకోసమే ఎంసిపిఐ(యు) కృషి చేస్తున్నదని పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. ఆదివారం ఎంసిపిఐ(యు) నర్సంపేట డివిజన్ ముఖ్య కార్యకర్తల సమావేశం డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజాసాహెబ్ అధ్యక్షతన స్థానిక నర్సంపేట పార్టీ కార్యాలయం ఓంకార్ భవన్‌లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పెద్దారపు రమేష్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను విస్మరించి ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నాయని ఈ క్రమంలో పేద మధ్యతరగతి ప్రజల సమస్యలు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.



మరోవైపు కంప్రదంలోని బిజెపి మతోన్మాద ఫాసిస్టు విధానాలకు పాల్పడుతూ భారతదేశ ప్రజాస్వామ్యాన్ని లౌకికత్వాన్ని కాలరాస్తున్నదని రాజ్యాంగాన్ని మార్చేందుకు కుట్ర పన్నుతున్నదని కష్టజీవుల హక్కుల కోసం దేశ సంపద రక్షణ కోసం పోరాడే శక్తులపై నియంతృత్వాన్ని నిర్బంధాన్ని ప్రయోగిస్తూ హిట్లర్ల పాలనను తలపిస్తుందని అన్నారు. స్వదేశీ విధానం అంటూనే దేశ సంప్రదాయాలను సంస్కృతిని ప్రజల ఐక్యతను విచ్ఛిన్నం చేస్తుందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో దేశ ప్రజల కోసం పనిచేసే కమ్యూనిస్టులు సామాజిక శక్తులు వామపక్ష పార్టీలు ఐక్యంగా ప్రజా ఉద్యమాలకు శ్రీకారం చుట్టాలని అందులో భాగంగా ఎంసిపిఐ(యు, ఆర్ఎంపిఐ పార్టీలు కమ్యూనిస్టు కోఆర్డినేషన్(సిసిసి)గా ఏర్పడి పనిచేస్తున్నాయని ఈ క్రమంలో నవంబర్ 5,6,7వ తేదిల్లో కమ్యూనిస్టు కోఆర్డినేటర్ కమిటీ (సిసిసి) జాతీయ సమావేశాలు హైదరాబాద్‌లోని ఓంకార్ భవన్‌లో జరుగుతున్న సందర్భంగా నవంబర్ 7న అక్టోబర్ విప్లవం గుర్తు చేసుకుంటూ ప్రస్తుత రాజకీయ పరిస్థితులు- మతోన్మాద ఫాసిస్టు కార్పొరేట్ శక్తుల ప్రమాదం- వామపక్ష కమ్యూనిస్టు శక్తుల కర్తవ్యం అనే అంశంపై సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జాతీయ సెమినార్ నిర్వహిస్తున్నట్లు దీనికి అన్ని కమ్యూనిస్టు పార్టీల జాతీయ సెమినార్ జయప్రధానికై కార్యకర్తలు కదిలి రావాలని పిలుపునిచ్చారు. అనంతరం జాతీయ సెమినార్‌కు సంబంధించిన గోడ పత్రికలను ఆవిష్కరించారు. పార్టీ డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి, డివిజన్ నాయకులు నాగెల్లి కొమురయ్య, కేశెట్టి సదానందం, కలకోట్ల యాదగిరి దామ సాంబయ్య, మార్త నాగరాజు, అనుముల రమేష్, కలకోట్ల నవీన్, ఏఐసిటియు జిల్లా అధ్యక్షుడు ఎండి.మాషుక్ పాల్గొన్నారు.

# దోపిడి లేని సమాజ నిర్మాణమే రవికి నిజమైన నివాళి

**-సిపిఐ రాష్ట్ర సమితి**

**సభ్యులు పంజాల రమేష్**

*నర్సంపేట, నవంబర్ 3, ప్రభాతవార్త*

దోపిడి లేని సమాజ నిర్మాణమే మెంద్రతి రవికి మనమిచ్చే ఘన నివాళి అని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్ అన్నారు. ఆదివారం నర్సంపేట పట్టణంలోని మాదన్నపేట రోడ్డు సిపిఐ కాలనీవాసి సిపిఐ నర్సంపేట మండల సమితి సభ్యులు మెంద్రతి రవి సంతాప సభలో వారు మాట్లాడుతూ దేశంలో రోజు రోజుకు దోపిడి పెరిగిపోయి సామాన్య ప్రజలు రేపు అవస్థలకు గురవుతున్నారు. వారి సమస్యలు పరిష్కారం కావాలంటే దోపిడి లేని సమ సమాజ వ్యవస్థ రావాలని దేశానికి స్వాతంత్ర వచ్చి సంవత్సరాలు గడుస్తూ ఉన్న కొన్ని సమస్య ఇంకా పరిష్కారం కాలేదని



ఇప్పటికి నిలువ నీడలేని పేద ప్రజలు కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం అన్న ప్రభుత్వ భూములను ఆక్రమించుకొని చాలీచాలని వసతుల మధ్య అనేక ఇబ్బందులు పడుతూ జీవనం కొనసాగిస్తారన్నారు. ప్రభుత్వాలు ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని విస్మరించి కల్లబొల్లి మాటలతో కాలయాపన చేస్తూ ప్రజల్ని మోసం చేస్తున్నారని వీటన్నిటికీ సరైన మార్గం కమ్యూనిజం అని ఆ బాటలో నడిచిన రవి అకాల మరణం కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటు అని ఆయన ఆశయాలను ఉనికి పుచ్చుకొని కమ్యూనిస్టు పార్టీ నిర్మాణం కోసం ప్రతి కార్యకర్త ముందుండి పని చేయాలని అప్పుడే రవికి నిజమైన నివాళి అర్పించిన వారమవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అక్కపెల్లి రమేష్, బూస రవీందర్, గన్నారపు రమేష్, జిల్లా సమితి సభ్యులు గడ్డం యాకయ్య, కందిక చెన్నాకేశవులు,ఆరెపల్లి దామెర కృష్ణ, పాలక కవిత, మియాపురం గోవర్ధన్, అయిత యాకుబ్, ఇల్లందుల సాంబయ్య, రవి, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# సభ్యత్వ నమోదులో దూసుకుపోతున్న బిజెపి

*నర్సంపేట, నవంబర్ 3, ప్రభాతవార్త*

నర్సంపేట నియోజకవర్గంలో రాష్ట్ర పార్టీ ఇచ్చిన టార్గెట్‌ను పూర్తి చేసుకొని సభ్యత్వంలో రికార్డు స్థాయిలో బిజెపి పార్టీ దూసుకుపోతుందని బిజెపి పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం నిర్వహించిన పత్రికా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో ఉన్న బిజెపి సభ్యత్వం నమోదును విజయవంతం చేస్తూ మోడి నాయకత్వం దేశానికి అవసరమని ప్రజలు గుర్తించారని అందుకే మూడో సారి ప్రధానిగా అవకాశం ఇచ్చారన్నారు. పది సంవత్సరాల క్రితం అభివృద్ధిలో, మౌళిక వసతుల కల్పనలో 70 ఏళ్ల పాలించిన కాంగ్రెస్ విఫలమైందని ఉచిత బియ్యం ఉచిత గ్యాస్, ముద్ర రుణాల వంటి సంక్షేమ పథకాలను బిజెపి ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. బిజెపిలో సభ్యునిగా చేరడం ప్రతి ఒక్కరికి గౌరవమన్నారు. సభ్యత్వం నమోదులో జిల్లాలోని నర్సంపేట



నియోజకవర్గం మొదటి స్థానంలో నిలుస్తుందన్న నమ్మకం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. బిజెపిలో సభ్యత్వం కొత్త కార్యక్రమం కాదని అన్నారు. యువతను అత్యధికంగా సభ్యత్వంలో భాగస్వామ్యం చేయాలన్నారు. తెలంగాణలో 2028 బిజెపి ప్రభుత్వం ఏర్పడే దిశగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. క్రియాశీల సభ్యత్వం నర్సంపేట నియోజకవర్గం నుండి 145 మంది క్రియాశీల క్రియాశీల సభ్యత్వం పొందారన్నారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టి అహర్నిశలు కష్టపడి పని చేసిన మండల అధ్యక్షులు, జిల్లా నాయకులు ముఖ్య నాయకులు సీనియర్ నాయకులు, వివిధ మోర్చాల నాయకులకు మహిళా మోర్చ సోదరీమణులకు అందరికి కృతజ్ఞతలు తెలిపారు. రానున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో 100 శాతం ప్రతి గ్రామం నుండి అభ్యర్థుల పోటీ బరిలో నిలబడుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఎస్టీ మోర్చా అధ్యక్షులు బానోతు వీరన్న, పార్లమెంట్ కోఆర్డినేటర్ కోట్ల రామచందర్‌రెడ్డి, 17వ వార్డు కౌన్సిలర్ గోల్యానాయక్, దుగ్గొండి మండల పార్టీ అధ్యక్షులు నేదురు రాజేందర్, చెన్నారావుపేట మండల అధ్యక్షులు దుంకుదువ్వ రంజిత్, నర్సంపేట రూరల్ మండల అధ్యక్షులు గంగిడి మహేందర్‌రెడ్డి, నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శులు కొంపెల్లి రాజేందర్, గూడూరు సందీప్, వరంగల్ జిల్లా యువ మోర్చా ప్రధాన కార్యదర్శి అచ్చ యాదకర్, యువ మోర్చ జిల్లా కార్యదర్శి ఎర్ర రాజు, నర్సంపేట మండల ప్రధాన కార్యదర్శి తాళ్లపెల్లి రాము, కొనుకటి నవీన్, తౌటం నిశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారికి ఎమ్మెల్యే దొంతి ఆశీర్వాదం

*చెన్నారావుపేట, నవంబర్ 3, ప్రభాతవార్త*



మండల కేంద్రం చెన్నారావుపేటలో చిన్నారిని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆశీర్వదించారు. గ్రామానికి చెందిన వజ్జంతి తులసి-రంజిత్‌ల దంపతుల కుమార్తె ప్రావిక నూతన వస్త్ర అలంకరణ ఫంక్షన్‌కి ముఖ్య అతిథిగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వీరి వెంట పిసిసి సభ్యులు పెండెం రామానంద్, మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, మండల అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్, లక్ష్మణ్‌నాయక్, జిల్లా కార్యదర్శి మొగిళి వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపిపి కేతిడి వీరారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మండ యాకయ్యగౌడ్, మండల ఉపాధ్యక్షులు నన్నెబోయిన రమేష్‌యాదవ్, ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య, కిసాన్‌సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దెన రమేష్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు నర్సయ్యగౌడ్, డైరెక్టర్ కుమారస్వామి, మాజీ ఎంపిటిసి ఈర్యనాయక్, బొంత శ్రీను, కుండె కుమారస్వామి, జోరు వీరయ్యగౌడ్, మెంతుల రమేష్, వెంకనన, బక్కన్న, పోలెపల్లి బిక్షపతి తోట రాము, మాచర్ల ఎల్లగౌడ్, లక్క విజయ్, లక్కరాజు పాల్గొన్నారు.

## గిరిజన విద్యార్థినికి ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే

*నర్సంపేట, నవంబర్ 3, ప్రభాతవార్త*



గిరిజనతండా నుంచి ఎంబిబిఎస్ అర్హత సాధించిన విద్యార్థినికి సహాయం చేయవలసిందిగా సోషల్‌మీడియా ద్వారా ఎబిఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్ ద్వారా సామాజిక సోషల్ మీడియా ద్వారా గౌరవ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి దృష్టికి తీసుకెళ్లి విద్యార్థినికి సహాయం చేసుందుకు ముందుకు వచ్చిన దొంతి మాధవరెడ్డికి ఇట్టి విషయాన్ని గిరిజన సంక్షేమ జిల్లా అధికారి దృష్టి ద్వారా ఐటిడిఏ పీవో, చిత్ర మిశ్రా ఐఎఎస్ అధికారిణి దృష్టికి తీసుకెళ్లి గిరిజన విద్యార్థినికి ఎంబిబిఎస్ విద్య అవకాశానికి సహాయం అందించిన శాసన సభ్యుడు దొంతి మాధవరెడ్డికి ఐటిడిఏ పీవో చిత్ర మిశ్రా ఐఎఎస్ మేడం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## కుట్రలు తిప్పికొట్టి ఐక్యతను చాటుకోవాలి

*చెన్నారావుపేట, నవంబర్ 3, ప్రభాతవార్త*

వర్గీకరణ పేరుతో విడదీసే కుట్రలు జరుగుతున్నందున దళితుల ఐక్యతను చాటుకోవాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా కన్వీనర్ కదారి కుమారస్వామి, కో కన్వీనర్ సాదు నర్సింగరావు ఉసిల్ల దయాకర్ అన్నారు. చెన్నారావుపేట మండల కేంద్రంలోని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ముఖ్య కార్యకర్తల సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ ఆగస్టు 1వ సుప్రీం కోర్టు ఆయా రాష్ట్రాలు ఎస్సీలకు వర్గీకరించుకోవచ్చని ఇచ్చిన జడ్జిమెంట్ రాజ్యాంగ విరుద్ధమన్నారు. దళితుల మధ్య విద్వేశాలు సృష్టిస్తూ మాల మాదిగలను విడగొట్టడానికి కుట్రలు జరుగుతున్నాయన్నారు. దళితులంతా ఐక్యంగా ఉండి తమ హక్కులను అలాగే రాజ్యాధికారం కోసం పాటుపడాలని వారు పిలుపునిచ్చారు.

**-నూతన కమిటీ ఎన్నిక....:**నంతరం చెన్నారావుపేట ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకొని వారికి నియామక పత్రాలు అందించారు. మండల కన్వీనర్‌గా కడగండ్ల యాకయ్య, కోఆర్డినేటర్లుగా బొల్లెపల్లి మల్లస్వామి, పోతురాజు నర్సయ్య, శీలం శంకర్, సాదు రాజులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కడగండ్ల అశోక్‌రావు, అశోద నర్సింగం, పత్తి అశోక్, కారు కరుణాకర్, కంచరదాసు రాజు, కనుకుల శ్రీను, సాలయ్య, బాబు, పత్యం, కనకరాజు, తదితరులు పాల్గొన్నారు.



# బాధ్యులను కఠినంగా చర్యలు తీసుకోవాలి

**-మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు**

*కాటారం, నవంబర్ 03, ప్రభాతవార్త*

వైద్యం అందించడంలో నిర్లక్ష్యం వహించి శిశువు మరణానికి కారణమైన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు అన్నారు. ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో బాధిత మహిళలను కలిసి వివారాలు అడిగి తెలుసుకొని పరామర్శించారు. జిల్లా వైద్యాధికారికి ఫోన్ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం మీడియా సమావేశంలో పుట్ట మధు మాట్లాడుతూ..కాటారం మండలం దంతాలపల్లి గ్రామానికి చెందిన తోట హరిత గత సోమవారం



కాటారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డెలివరీ కోసం అడ్మిట్ అవ్వగా డాక్టర్ మౌనిక సాధారణ డెలివరీ అవుతుందని చెప్పి మూడు రోజులు లేబర్ రూమ్‌లో ఉంచి సరైన వైద్యం అందించక పోవడంతో కడుపులో శిశువు చనిపోవడం జరిగిందని అన్నారు. వైద్యుల నిర్లక్ష్యంతో శిశువు మరణించిందని, రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో సరైన వైద్యం అందించడం లేదని ఆరోపించారు. సమస్యలపై స్పందించిన వారిపై అక్రమ కేసులు నమోదు చేస్తున్నారని, ఈ విషయమై కలెక్టర్ స్థానిక ఎమ్మెల్యే స్పందించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, లేనియెడల ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ కాటారం మండల ఇంచార్జ్ జోడు శ్రీనివాస్, టిఆర్ఎస్ పార్టీ కాటారం మండల ఉపాధ్యక్షులు ఊర వెంకటేశ్వర రావు, మండల లక్ష్మారెడ్డి, పంతకాని సడవలి, నరివెద్ది శ్రీనివాస్, జక్కు శ్రావణ్, వంగళ రాజేంద్రచారి, తదితరులు పాల్గొన్నారు.




## ఉరివేసుకొని ఒకరి ఆత్మహత్య

*చిట్యాల, నవంబర్ 03, ప్రభాతవార్త*



కుటుంబ కలహాలతో మనోవేదనకు గురై మండలంలోని గోపాలపురం గ్రామానికి చెందిన నాంపల్లి తిరుపతి అనే వ్యక్తి ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన తిరుపతి వ్యాపారం చేసుకుంటూ జీవించేవాడని తెలిపారు. ఈ క్రమంలో ఈ నెల 1న మన భార్యతో గొడవపడి తన బావమరిది వివాహానికి బట్టలు పైసలు పెట్టలేదని గొడవ పడి వాటిని తీసుకురమ్మని తన భార్య సరళను పుట్టింటికి పంపినట్లు చెప్పారు. అదే రోజు రాత్రి తిరుపతి చీరతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు మృతుడి భార్య సరళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపారు. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

## కాటారం పిహెచ్‌సీలో విచారణ చేపట్టిన వైద్య బృందం

**-నివేదికను జిల్లా వైద్యాధికారికి అందజేస్తామని వెల్లడి**

*కాటారం, నవంబర్ 03, ప్రభాతవార్త*




కాటారం మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టరన మధుసూదన్ ఆదేశాల మేరకు జిల్లా ఆసుపత్రికి రిఫర్ అయిన గర్భిణీ స్త్రీ గురించి ఎంక్వయిరీ టీం సభ్యులు జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రీదేవి, జిల్లా ఎన్‌సీడీ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రవి రాథోడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గత మూడు రోజుల క్రితం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి జిల్లా ఆసుపత్రికి రెఫర్ అయినా గర్భిణీ స్త్రీ గురించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విచారణ చేశారు. విచారణలో వైద్యాధికారిణి డాక్టర్ మౌనిక రిఫరల్ అయిన గర్భిణీ స్త్రీ గురించి అన్ని వివరాలను అడిగి విచారణ చేశారు. జరిగిన విచారణ రిపోర్టును జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి అందజేయడం జరుగుతుందని జిల్లా ఎన్‌సీడి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రవి రాథోడ్ తెలియజేశారు. ఈ విచారణ కార్యక్రమంలో ఎంక్వయిరీ టీం సభ్యులు జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ శ్రీదేవి, జిల్లా ఎన్సీడీ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రవి రాథోడ్, స్థానిక వైద్యాధికారిణి డాక్టర్ మౌనిక, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన దుద్దిల్ల శ్రీను బాబు

*కాటారం, నవంబర్ 03, ప్రభాతవార్త*

కాటారం మండలంలోని విలాసాగర్ గ్రామములో మహమ్మద్ నబీ మృతిచెందగా, గంగారం మూల రోడ్‌లో బొమ్మ పోచిరెడ్డి మృతి చెందగ ఐటి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సోదరుడు, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శ్రీను బాబు మృతుల చిత్రపటానికి ఆదివారం పూలమాల వేసి నివాళులర్పించారు. మృతుల కుటుంబ సభ్యులను ఓదార్చి వారి ఆత్మశాంతి చేకురేలా ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. పరామర్శలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చీమల సందీప్, గంగారం మాజీ సర్పంచ్ తెప్పల దేవేందర్ రెడ్డి, తెప్పల ప్రభాకర్ రెడ్డి, కామిడి వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీకి చెందిన అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## మెడిసిన్‌లో సీటు సాధించిన దళిత బిడ్డ

**-అంబేద్కర్ సాక్షిగా ఘనంగా సన్మానం**

*ప్రభాతవార్త ఎల్కతుర్తి:*



మండలంలోని జిలుగులు గ్రామానికి చెందిన అరేపల్లి సునీత రాజయ్య కుమార్తె అక్షయకు సిద్దిపేటలో మెడిసిన్(ఎంబిబిఎస్) సిట్ సాధించడంపై దళిత నాయకులు అంబేద్కర్ ఆశయ సాధన కోసం పరుగులు పెడుతున్న క్రమములో కుమారి అక్షయకు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా సన్మానించారు. భవన నిర్మాణ మండల అధ్యక్షులు రేణుకుంట్ల సాంబయ్య వారి ఆధ్వర్యంలో అక్షయకు శాలువాతో సన్మానించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు శనిగారం వెంకటేష్, అంబేద్కర్ రాష్ట్ర నాయకులు మేకల చెరాలు, రాష్ట్ర నాయకులు జడ్సన్ కిరణ్, ప్రకాష్, స్వామిరావు, అక్షయ తల్లి సునీత, తండ్రి రాజయ్య పాల్గొన్నారు.

## కాకతీయ మేయిన్ కెనాల్‌లో పడి వృద్ధురాలు ఆత్మహత్య

*సంగెం, నవంబర్ 3, ప్రభాతవార్త*



ఎస్సారెస్పీ కాకతీయ మేయిన్ కెనాల్‌లో పడి వృద్దురాలు ఆత్మహత్య చేసుకున్న సంఘటన సంగెం ఎస్ఐ నరేష్ తెలిపిన వివరాల ప్రకారం మృతురాలి కుటుంబ సభ్యుల ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్న విషయానుసారంగా వివరాల్లోకి వెళితే పర్వతగిరి మండల పరిధిలోని శ్రీనగర్ గ్రామానికి చెందిన పాతూరి చంద్రమ్మ(75) ఈమెకు ఇద్దరు కుమారులు ముగ్గురు కుమార్తెలు కలరు. ఇందులో పెద్ద కుమారుడు ఖిలావరంగల్ మండల పరిధిలో గల గుంటూరుపల్లి(గాడిపల్లి గ్రామంలో ఉంటున్న పెద్ద కుమారుడు రామారావు పోషణలో ఉంటుంది. మృతురాలి భర్త పాతూరి పిచ్చయ్య గతంలో అనారోగ్యంతో మరణించగా చిన్న కుమారుడు వెంటేశ్వర్‌రావు కూడా కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మృతిచెందడంతో మనోవేదనతో కృంగిపోతూ దీనికి తోడు వృద్ధాప్య రిత్య కూడా మానసిక స్థితి కోల్పోయిందని గాడిపల్లి కాలక్షేపం కోసం తీగరాజుపల్లి గ్రామంలో గల స్కూల్ చర్చికి ప్రతి ఆదివారం వచ్చేదని అదేమాదిరిగా ఆదివారం రోజున ఉదయం పది గంటల ప్రాంతంలో యదావిదిగా చర్చికి వచ్చిందని ప్రార్థన అనంతరం చర్చి నుంచి బయటకు వెళ్లిపోయిందని సుమారు 1గంటల నుంచి 2గంటల ప్రాంతంలో గ్రామ సమీపన గల కాకతీయ మెయిన్ కెనాల్ వద్దకు వెళ్లి బ్రిడ్జి వద్ద నున్న ర్యాంపు ద్వారా నేరుగా కాల్వ లోపలికి దిగడంతో చంద్రమ్మ అక్కడికక్కడే మృతిచెందినదని గ్రామస్థానికుల ఫోన్ ద్వారా తెలుసుకున్న ఎస్ఐ హుటాహుటిన వచ్చి మృతురాలి శవాన్ని బయటికి తీసి కుటుంబ సభ్యుల సమక్షంలో పంచనామ చేసి శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఎంజిఎంకు తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ నరేష్ తెలిపారు.

## గిద్దె ముత్తారం గ్రామంలో సెల్‌టవర్ ఏర్పాటు చేయాలి

**-కమ్యూనికేషన్ పెరిగినప్పటికి..సిగ్నళ్ళకు గ్రామం దూరం**

**-సమాచారాల కోసం ఇబ్బందులు పడుతున్న ప్రజలు**

*చిట్యాల, నవంబర్ 03, ప్రభాతవార్త*




టెలికం రంగంలో దేశం, రాష్ట్రం ఎంతో అభివృద్ధి పథంలో ముందు వెళుతున్న నేపథ్యంలో ఓ గ్రామం సెల్‌ఫోన్ల సిగ్నల్స్ కోసం ఎదురుచూడడం విస్మయానికి గురిచేస్తుంది. ఒకప్పుడు పోటీ పడుతూ సెల్ టవర్లను ఏర్పాటు చేసిన ప్రైవేటు కంపెనీలు ప్రభుత్వ రంగ సంస్థలు ఏర్పాటుచేసిన టెలికం రంగాలకు తొక ముడిచారు. ప్రభుత్వ రంగ సంస్థలు గ్రామానికి చిన్నచూపు చూడడం వల్ల మండలంలోని గిద్ద ముత్తారం గ్రామం సమాచార వ్యవస్థకు దూరంగా ఉండిపోయింది. వైఫైలు, 5జి, 6జి, 10జిబిలు కండంతరాలను దాటుతూ టెలికం రంగాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన ప్రభుత్వాలు గ్రామీణ ప్రాంత ప్రజలను ఆ దిశగా అభివృద్ధి చేయకపోవడం వల్ల ఆ గ్రామంలో సిగ్నల్స్ లేక ప్రజలు సమాచారం కోసం పడరాని పాట్లు పడుతున్నారు. ప్రభుత్వ సంక్షేమం గ్రామీణ ప్రాంతాలకు చేరినప్పుడే అసలైన స్వాతంత్ర్యం సిద్దించినట్లు ఆవుతుందని, జాతిపిత మహాత్మగాంధీ చెప్పిన మాటలు గుర్తు చేసుకుంటూ గ్రామస్తులు ప్రైవేటు, ప్రభుత్వ సంస్థలపై దుమ్మెత్తి పోస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు, ప్రభుత్వం స్పందించి తమ గ్రామంలో సెల్ టవర్లను ఏర్పాటుచేసి, కమ్యూనికేషణ్ రంగాన్ని విస్తృతపరచాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## అదుపుతప్పి కారు బోల్తా..!

**-నలుగురికి స్వల్ప గాయాలు**

**-ఆసుపత్రికి తరలింపు**

*భూపాలపల్లి రూరల్, నవంబర్ 03, ప్రభాతవార్త*



అదుపుతప్పి కారు బోల్తా పడిన ఘటనలో నలుగురికి స్వల్ప గాయాలయ్యాయి. ఈ ఘటన ఆదివారం సాయంత్రం ఐదు ముప్పై గంటల సమయంలో భూపాలపల్లి మండలంలోని కమలాపూర్ క్రాస్ సమీపంలో చోటుచేసుకుంది. బెల్లంపల్లికి చెందిన కడదాసు సుభాష్ సునీత దంపతులు కాళేశ్వరం దర్శనానికి వెళ్ళి తిరిగి బంధువుల ఇంటికి భూపాలపల్లికి వస్తుండగా మార్గమధ్యంలో కోతులు అడ్డురావడంతో వాటిని తప్పించబోగా కారు అదుపుతప్పి బోల్తా పడింది. సుభాష్‌తో పాటు అతని భార్య సునీత వారి కుమారుడు సాయి చరణ్ వారి చెల్లి సంధ్యలకు స్వల్పంగా గాయాలయ్యాయి. పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం తరలించారు.




# రాష్ట్ర స్థాయిలో గెలుపొంది పాఠశాలకు పేరు తీసుకరావాలి

## - రాష్ట్ర స్థాయి టేబుల్ టెన్నిస్‌కు ఎంపికైన జడ్పీఎస్ఎస్ విద్యార్థులు

## - ప్రధానోపాధ్యాయులు సీహెచ్.సురేందర్

*పరకాల, ప్రభాతవార్త, నవంబరు 03:*

కొత్తగూడెంలో జరిగేటువంటి రాష్ట్ర స్థాయి టేబుల్ టెన్నిస్ క్రీడలకు పరకాల పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర, బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు కె.అఖిల్, పి.పూర్ణచందర్, సిహెచ్. అలేఖ్య, ఇ.భువనేశ్వరిలు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిలువేరు సురేందర్ తెలిపారు. విద్యార్థులు జిల్లా స్థాయిలో జరిగిన టేబుల్ టెన్నిస్ పోటీల్లో పాల్గొని గెలుపొంది ఎంపికైనారు. కొత్తగూడెంలో ఈ నెల 3 నుంచి 5వ తేదీ వరకు జరిగే రాష్ట్ర స్థాయి టేబుల్ టెన్నిస్ పోటీల్లో పాల్గొంటారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సీహెచ్.సురేందర్ మాట్లాడుతూ ప్రతి ఒక విద్యార్థిలో నైపుణ్యత ఉంటుందని, అది గుర్తించి అన్ని రంగాలలో ముందుకు వెళ్లాలన్నారు. క్రీడల ద్వారా శరీరాక మానసికోల్లాసంతో పాటు భవిష్యత్‌లో




ఉద్యోగ అవకాశాలు కూడా ఉంటాయని అన్నారు. రాష్ట్ర స్థాయిలో పాల్గొని జాతీయ స్థాయికి ఎంపికై తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థుల ఎంపికకు కృషి చేసిన పీఈడీ కరిత కుమారి, విద్యార్థినీ, విద్యార్థులను పాఠశాల పక్షాన ఎండీ దావూద్, భద్రయ్య, ఓ.భాగ్యమ్మ, సుజన్‌కుమార్, డి.నాగయ్య, జి.సంజీవయ్య, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# నిరుపేదలకు న్యాయం జరగాలి : సిపిఐ

*భీమదేవరపల్లి, నవంబర్ 03, ప్రభాతవార్త :*



నిరుపేద లబ్దిదారులకు న్యాయం జరగాలని రాష్ట్ర సిపిఐ సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం రోజు సిపిఐ కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లబ్ధిదారులైన నిరుపేదలకు ఇండ్లు, రేషన్ కార్డులను మంజూరు చేసి త్వరితగతిన అందజేయాలని రేషన్ కార్డును ప్రామాణికంగా తీసుకోకుండానే లబ్ధిదారులకు ఇండ్లు మంజూరు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ నెల 6న ఇంద్రమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ క్షేత్ర స్థాయిలో జరగాలని నిరుపేదలకు న్యాయం జరగాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకున్న నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని వేడుకున్నారు.

# నిరుద్యోగ యువత ఉపాధికై పోరాటానికి సిద్ధం కావాలి

## - డివైఎఫ్ఐ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సారంపల్లి వాసుదేవరెడ్డి

*బాలసముద్రం, ప్రభాతవార్త, నవంబరు 03:*

నేటి నిరుద్యోగ యువత ఉపాధి కోసం పోరాటాలకు సిద్దం కావాలని, ఆశయాల బాటలో డివైఎఫ్ఐ అలుపెరుగని పోరాటం చేస్తుందని డీవైఎఫ్ఐ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సారంపలిన్ల వాసుదేవరెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం హనుమకొండ రాంనగర్ సుందరయ్య భవన్‌లో డివైఎఫ్ఐ 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా డివైఎఫ్ఐ జెండాను జిల్లా ఉపాధ్యక్షులు మంద సుచందర్ ఎగరవేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వాసుదేవరెడ్డి మాట్లాడుతూ పోరాటం, త్యాగం, పురోగాభివృద్ధి కోసం లక్ష్యాలతో 1980 సంవత్సరంలో పంజాబ్ రాష్ట్రంలో లూథియానాలో ఏర్పడిన డివైఎఫ్ఐ జాతీయ ఉద్యమంలో దేశం కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరుల స్ఫూర్తితో అందరికి విద్య, ఉపాధి కోసం నిరంతరం పోరాటాలు చేస్తుందని అన్నారు. నవ సమాజ నిర్మాణమే లక్ష్యంగా సమసమాజ స్థాపన కోసం ఎంతో మంది కార్యకర్తలు త్యాగం చేసిందన్నారు. మా దేహముక్కలైన ఈ దేశాన్ని ముక్కలు కానివ్వమంటూ నినదిస్తూ విచ్ఛిన్నకర వేర్పాటువాద ఉద్యమాలకు వ్యతిరేకంగా దేశ సమైక్యతకు పాటుపడుతుందన్నారు. దేశంలో మహిళలు, యువతులపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా రక్షణ కల్పించాలని పోరాడుతుందని తెలిపారు. ప్రైవేటు హాస్పిటల్‌లో వైద్య వ్యాపారాన్ని వ్యతిరేకిస్తూ ప్రభుత్వ వైద్యాన్ని మెరుగుపర్చాలని, ప్రభుత్వ




శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాల కోసం నోటీఫికేషన్ విడుదల చేయాలని ఎన్నో ఉద్యమాలు నడిపించిన చరిత్ర డివైఎఫ్ఐది అన్నారు. నేటి పాలకులు అనుసరిస్తున్న యువజన వ్యతిరేక విదానాలపై యువతను ఐక్యపరుస్తూ మతోన్మాద వ్యతిరేక విదానాలను ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. డివైఎఫ్ఐ ఆద్వర్యంలో దేశ వ్యాప్తంగా మతోన్మాదానికి వ్యతిరేకంగా జరుగుతున్న ఉద్యమంలో యువత బాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి.తిరుపతి, సహాయ కార్యదర్శి ఓ.చిరంజీవి, యంగ్ ఉమెన్స్ జిల్లా కన్వీనర్ నాంపల్లి మౌనిక, ప్రజా సంఘ నాయకులు ధరావత్ భానునాయక్, కంచర్ల కుమార్, డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు జట్టి కుమార్, నాయకులు మహేష్, రాజు, అరవింద్, సంతోష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు

*హసన్‌పర్తి, ప్రభాతవార్త,*



నవంబరు 03: 66వ డివిజన్ హసన్‌పర్తి మండల కేంద్రానికి చెందిన మీసరకొండ వీరమల్లు దంపతుల కుమారుడి ఎంగేజ్మెంట్ ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ వార్డుమెంబర్ పోతురాజు ప్రభాకర్ వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. పెళ్లి అంటే మూడుముళ్ల బంధమని, జీవితంలో కలకాలం కలిసిమెలిసి ఉండాలని అన్నారు. ఆయన వెంట ఎర్రగట్టుగుట్ట దేవస్థానం ధర్మకర్తల కమిటీ మాజీ సభ్యుడు కుమారస్వామి, మేకల శోభన్‌బాబు, పొలం రవీందర్, సాదుల రవిందర్ తదితరులు పాల్గొన్నారు.

# స్విమ్మింగ్‌లో బంగారు పతకం సాధించుకున్న వెస్‌లా

*హసన్‌పర్తి, ప్రభాతవార్త, నవంబరు 03:*




తెలంగాణ స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నవంబరు 1 నుండి 3 వరకు ఎల్బీనగర్‌లో జరిగిన 68వ ఎస్‌జీఎఫ్ అండర్-19 స్విమ్మింగ్ పోటీలలో అత్యంత ప్రతిభ చూపి 50 మీటర్ల బటర్ ఫ్లై పోటీలలో బంగారు పతాకాన్ని సాధించిన కడార్ల స్వప్నను కళాశాల సిబ్బంది ఘనంగా సత్కరించారు. హసన్‌పర్తి మండల కేంద్రంలోని టీఎస్ఆర్‌జెసిలో ఇంటర్ చదువుతున్న వెస్లా స్విమ్మింగ్‌లో అనేక పథకాలను సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ హిందూమతి తెలిపారు. స్కూల్ ఫెడరేషన్ గేమ్స్‌లో బంగారు పతకంతో పాటు 100 మీటర్ల ఫ్రీ స్టైల్‌లో సిల్వర్ మెడల్ 50 మీటర్ల బ్రెట్ స్ట్రోక్ విభాగంలో బ్రాంచ్ మెడల్ సాధించి నవంబరు 24 నుంచి గుజరాత్‌లో జరుగనున్న జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు స్విమ్మింగ్ కోచ్ నవీన్ తెలిపారు. కళాశాలలో చదువుతో పాటు స్విమ్మింగ్‌లో రానిస్తూ ఎంతో చురుకుగా ఉండే వెస్లా జాతీయ స్థాయిలో సైతం మంచి ప్రతిభ చూపాలని కళాశాల సిబ్బంది ఆకాంక్షించారు. కడార్ల వెస్లా క్రీడల్లో రాణించడానికి కళాశాల పిడి నాజర్, రేష్మ తదితరులు ప్రోత్సాహం ఎంతో ఉపయోగపడిందని హిందూమతి తెలిపారు. రాష్ట్రస్థాయిలో అనేక పథకాలను సాధించిన విద్యార్థినీ వెస్లాను కళాశాల సిబ్బంది ఆదివారం ఘనంగా సన్మానించారు.

# ఎమ్మెల్యే రేవూరివి అనాలోచిత చర్యలు

## - కౌన్సిలర్ దామెర మొగిలి ధ్వజం

*పరకాల, ప్రభాతవార్త, నవంబరు 03:*

పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి అనాలోచిత చర్యలతో పాటు అభివృద్ధి కుంటుపడుతుందని మున్సిపల్ కౌన్సిలర్, బీఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దామెర మొగిలి అన్నారు. పట్టణంలో ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో మొగిలి మాట్లాడుతూ పరకాల మున్సిపల్ పరిధిలో 6,7,13,17 పరిదిలో గత ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అభివృద్ధి పనుల కోసం నిధులు మంజూరు చేసి శిలాఫలకాలు వేయగా ప్రస్తుత ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి రాజకీయ కక్ష సాధింపు ధోరణితో పనులను రద్దు చేసి పైశాచిక ఆనందం పొందుతున్నారని విమర్శించారు. ఆయా వార్డుల్లో ప్రజల కోరికల మేరకు మున్సిపల్ కౌన్సిలర్లు తీర్మానం చేసిన మేరకు పనులను ప్రతిపాదించి గత ఎమ్మెల్యే ధర్మారెడ్డి నిధులు మంజూరు చేయించగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి మంజూరైన నిధులను రద్దు చేయించడంలో ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి పేదల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని రాజీవ్ ఆరోగ్యశ్రీ, 108 పథకాన్ని ప్రవేశపెట్టారని, ఆ పథకాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ రద్దు చేశారా అని, ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం చేపట్టే పనులను ఏ ప్రభుత్వమైనా ఆమోదించాల్సిన అవసరం ఉందన్న ఇంగిత జ్ఞానం కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఉండాలన్నారు. గత ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి వేసిన శిలాఫలకాలను తొలగించి తామేదో కొత్త పనులను చేస్తున్నామన్న భ్రమలు కల్పించి కొత్తగా శిలాఫలకాలను వేస్తున్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి ప్రస్తుతం తానుంటున్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ఖాళీ చేస్తారా, కొత్తది నిర్మించుకుంటారా ప్రజలకు బహిర్గతం చేయాలని సవాల్ విసిరారు. బీఆర్‌ఎస్ పార్టీ శ్రేణులను ఇబ్బందులకు గురిచేస్తామనుకుంటే సహించేది లేదని, తెలంగాణ ఉద్యమంలో లాటి దెబ్బలు, పోలీసు కేసులు ఎన్నో చవిచూసామని అన్నారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు రేగూరి జయపాల్‌రెడ్డి, పాలకుర్తి గోపి, గొర్రె స్రవంతి, శనిగరపు రజనీ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బండి సారంగపాణి, పార్టీ నాయకులు నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# బీసి గణన పారదర్శకంగా నిర్వహించాలి

-ఇందిరమ్మ ఇల్లు గ్రామ సభల ద్వారా ఎంపిక చేయాలి
-వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల సంఖ్యను పెంచాలి
-సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు సాంబశివ




*గోవిందరావుపేట ప్రభాతవార్త :*
దేశ వ్యాప్తంగా చేపట్టిన బీసీ గణన పారదర్శకంగా నిర్వహించాలని సిపిఎం పార్టీ ములుగు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బిరెడ్డి సాంబశివ అన్నారు. ఆదివారం సిపిఎం పార్టీ గోవిందరావుపేట మండల కమిటీ సమావేశం అంబాల మురళి అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సాంబశివ హాజరై మాట్లాడుతూ బీసీ గణన నిర్వహణకు అదనపు బృందాలను కేటాయించాలని సర్వే సమగ్రంగా నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇల్లు అర్హులైన ప్రతి ఒక్కరికి గ్రామ సభల ద్వారా ఎంపిక చేయాలని కోరారు. ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇంటి స్థలం కేటాయించి పక్కా ఇల్లు కట్టించి ఇవ్వాలని అన్నారు. రైతుల రుణమాఫీ విషయంలో ప్రభుత్వం వైఖరి మార్చుకోవాలని ఒకటేసారి రుణమాఫీ చేయాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాల సంఖ్యను పెంచాలని, మధ్య దళారుల నుండి రైతులను కాపాడాలని డిమాండ్ చేశారు. అందుకోసం సిపిఎం పార్టీ కార్యకర్తలు పోరాటాకలు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి, మండల కమిటీ సభ్యులు తీగల ఆగిరెడ్డి, గొంది రాజేష్, కడారి నాగరాజు, గుండు రామస్వామి, గుండు లెనిన్, కాప కోటేశ్వరరావు, సామ చంద్రారెడ్డి, కందుల రాజేశ్వరి, మంచాల కవిత, సప్పిడి ఆదిరెడ్డి, కోటం కృష్ణారావు, క్యాతం సూర్యనారాయణ, మహేందర్, గోపిశెట్టి ఐలయ్య, ఎస్డీ అంజాద్, పిట్టల అరుణ్, సిరివెల్లి జీవన్, రాజు, ఉపేంద్రచారి పాల్గొన్నారు.

# పరకాలలో ట్రాఫిక్ ఇబ్బందులు

**- ఇరుకుగా రోడ్లు.. పెరిగిన వాహనాల రద్దీ**
**- పార్కింగ్ స్థలాలు కరువు**
**- రోడ్లపైనే వాహనాల నిలిపివేత**
**- ఆటో స్టాండ్‌లకు చోటు కరువు**
**- పట్టణంలో ట్రాఫిక్ కష్టాలు**

పరకాల, ప్రభాతవార్త, నవంబరు 03ః
పరకాల పట్టణంలో ట్రాఫిక్ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. రోజురోజుకు వాహనాల రద్దీ పెరుగుతుండడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. పట్టణం మీదుగా హుజూరాబాద్, భూపాలపల్లి ప్రధాన రహదారులు ఉండడంతో ప్రతి నిత్యం వందల సంఖ్యలో వాహనాలు వీటికి తోడు భారీ వాహనాలు కూడా పట్టణంలోకి ప్రవేశించడంతో ట్రాఫిక్ సమస్య ఏర్పడుతోంది. ట్రాఫిక్‌ను అదుపు చేయాల్సిన అధికారులు ద్విచక్ర వాహనాలను తనిఖీ చేసి చేతులు దులుపుకుంటున్నారు. పరకాల పట్టణంలో ద్విచక్ర వాహనాలతో పాటు కారు, ఆటోల సంఖ్య విపరీతంగా పెరిగింది. ఉదయం 9 నుంచి మొదలుకొని రాత్రి 9 గంటల వరకు రోడ్లన్నీ రద్దీగా మారుతున్నాయి. కార్యాలయాలకు వివిధ పనులపై మార్కెట్‌కు వచ్చే ప్రజలతో రోడ్లు కిక్కిరిసి కనిపిస్తున్నాయి.

**- ఎక్కడ చూసినా రద్దీ..**
పరకాలలో ఎక్కడ చూసినా వాహనాల రద్దీ. ఫుట్‌పాత్‌లపై వాహనాలు తోపుడు బండ్లు ఉండడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. చాలీచాలని రోడ్లతో ట్రాఫిక్ సమస్యకు దారి తీస్తున్నాయి. డివిజన్ కేంద్రంగా ఉన్న పరకాల ప్రజలకు ఇబ్బందిగా మారింది. వాహనాల తాకిడి పెరుగుతుండడంతో సమస్యత తీవ్ర రూపం దాల్చుతోంది. భూపాలపల్లి, పరకాల పట్టణంతో పాటు మండలాల నుంచి వచ్చి పోయే వాహనాల తాకిడి పెరగడంతో రోడ్డుకు ఇరువైపులా పార్కింగ్ చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ఆటో స్టాండ్‌లకు అనువైన స్థలం లేకపోవడంతో రోడ్లపైనే పార్కింగ్ చేస్తున్నారు. మొదలే ఇరుకైన రోడ్లు వాటిపై నిర్వహిస్తున్న ఫుట్ పాత్ వ్యాపారం కారణంగా వాహనదారుల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. పాదచారులు సైతం అడుగు తీసి అడుగు వేయలేని పరిస్థితి నెలకొంది. పట్టణం మీదుగా నిత్యం ఈ రహదారి వెంట వేల సంఖ్యలో ఇటు భూపాలపల్లి వైపు హుజూరాబాద్, కరీంనగర్ వైపు రాకపోకలు కొనసాగిస్తూ ఉంటాయి. రద్దీగా ఉండే ఈ రోడ్డుకు ఇరువైపులా ఎక్కడ పడితే అక్కడ వాహనాలు పార్కింగ్ చేయడం ద్వారా దూర ప్రాంతాలకు వెళ్లే భారీ వాహనాలకు ఇబ్బందులు తప్పడం లేదు. గతంలో ట్రాఫిక్ సమస్యను పట్టించుకోకపోయినప్పటికీ డివిజన్ కేంద్రంగా మారిన నేపథ్యంలో ట్రాఫిక్‌పై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

**- ప్రధాన కూడళ్ల వద్ద ట్రాఫిక్ కష్టాలు...**
ప్రధాన కూడళ్లు అయిన బస్టాండ్, చౌరస్తా, పాత ఏటీఎం సెంటర్, జయ థియేటర్ రోడ్, వెల్లంపల్లి రోడ్డులో ట్రాఫిక్‌కు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ ప్రధాన కూడళ్లలో వ్యాపార, వాణిజ్య సముదాయాలు ఉండడంతో వీటి సమీపంలో ఆర్టీసీ బస్టాండ్ ఉండడంతో నిత్యం ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవుతున్నాయి. రోడ్లు విస్తారంగా లేకపోవడం ఇరువైపులా వ్యాపార సముదాయాలు ఉండడంతో వినియోగదారులు వస్తువుల క్రయ విక్రయాల కోసం వచ్చినప్పుడల్లా ద్విచక్ర వాహనాలను, నాలుగు చక్రాల వాహనాలను రోడ్డు పైనుంచి తమ పనులను కొనసాగించాల్సిన పరిస్థితులు ఉన్నాయి. వాహనాలను రోడ్లపైనే పార్కింగ్ చేయడంతో ఇతర వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయి.





## రాజాపేటలో మహిళా బృందం సామూహిక పారాయణం

*రాజాపేట, నవంబర్ 3 ప్రభాతవార్త :*
రాజాపేట మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో శనివారం రాత్రి శ్రీమన్నారాయణ భజన బృందం సామూహిక విష్ణు సహస్ర నామ పారాయణం చేపట్టారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. విష్ణు సహస్రనామార్చనలు, హనుమాన్ చాలీసా, గోవింద నామాలు, శ్రీ లలిత సహస్ర నామార్చనలు, పలు అర్చన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిర్రు భ్యాగలక్ష్మి, అనిత, కృష్ణ నీల, బోగలత, ఉప్పల అన్నపూర్ణ తదితరులు ఉన్నారు.. గ్రామ ప్రజల క్షేమం కోసం ప్రతి శనివారం పారాయణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు విష్ణు సహస్రనామ మహిళా బృందం సభ్యులు తెలిపారు.






## భట్టు రాజుల సమస్యలు పరిష్కరించాలి

తెలంగాణ రాష్ట్ర భట్రాజు సంఘం రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షుడు లయన్ అంబటి రమణాకర్ రాజు



**ములుగు, నవంబర్ 3, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో దుర్భర జీవితం గడుపుతున్న భట్టు రాజు కులస్థుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర భట్రాజు సంఘం రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షుడు లయన్ అంబటి రమణాకర్ రాజు అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ భట్టు రాజులు ఆర్థిక, సామాజిక, విద్య, రాజకీయ రంగంలో వెనుకబడి ఉన్నారని ఆయన ఆవేదన చెందారు. భట్టురాజులను బీసీ డి నుండి బీసీ ఏ లోకి మార్చాలని, భట్టు రాజులకు ప్రభుత్వ నామినేషన్ పోస్టులలో అవకాశం కల్పించాలని, ప్రత్యేక కార్పోరేషన్ పాలక మండలి చైర్మన్‌గా మరియు సభ్యులుగా భట్టు రాజులనే ఎంపిక చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ లో గానీ, కార్పోరేషన్ లలో గాని, మున్సిపల్ కార్యాలయంలో భట్రాజులకు రాజకీయంగా అవకాశం కల్పించాలని కోరారు. సంచార జాతులలో ఒకటైన భట్రాజులకు రాజకీయంగా, ప్రత్యేక అవకాశం కల్పించాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలోని భట్రాజుల విద్యార్థులను పట్టణాలలో, ఇతర ప్రాంతాలలో చదువుకోవడానికి సౌకర్యం లేనందున, వారికి ప్రభుత్వం ప్రత్యేకంగా హాస్టల్స్‌ను ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలలో భట్రాజులకు సముచిత స్థానం కల్పించాలని ఉన్నత విద్యనభ్యసించడానికి భట్టు రాజు విద్యార్థులకు స్కాలర్‌షిప్ మరియు ఇతర సదుపాయాలు కల్పించాలని, ఇండ్లు లేని నిరుపేదలకు స్థలాలు, ఇండ్లు కేటాయించాలని రమణాకర్ రాజు ప్రభుత్వాన్ని కోరారు.

## కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

-పసరలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన పిడిఎం గోవిందు చౌహాన్



**గోవిందరావుపేట ప్రభాతవార్త:** రైతులు పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర, బోనస్ పొందాలని డిఆర్‌డిఏ పిడిఎం గోవిందు చౌహాన్, సిసి శ్యామ్‌లు అన్నారు. ఆదివారం గోవిందరావుపేట మండలంలోని పసర సిద్ధార్థ హైస్కూల్ 163 జాతీయ రహదారి పక్కన స్టేజీ వద్ద శ్రావ్యంజలి గ్రామైక్య సంఘం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సన్నాలతో పాటు దొడ్డు ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు. రైతులు దళారులకు ధాన్యం విక్రయించి నష్టపోవద్దని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రావ్యంజలి గ్రామైక్య మహిళా సంఘం వివో సభ్యులు పోరిక శాంత, పగడాల రజిత, మెరుగు ఉమా, తూడి లక్ష్మి, రైతులు ఏనుగు సమ్మిరెడ్డి, ఏలబైన లింగయ్య, మద్దినేని శ్రీను, బడేటి సమ్మయ్య, సామ సమ్మిరెడ్డి, కంచర్ల చంద్రమౌళి, బండారి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# కనిపించని ప్రత్యేకాధికారుల పాలన

**- గ్రామాలకు రారు.. సమస్యలు పట్టించుకోరు**

**- గ్రామాల్లో పరిష్కారం కాని సమస్యలు**

*పరకాల, ప్రభాతవార్త, నవంబరు 03:*

సర్పంచ్‌లు, ఎంపీటీసీ, జడ్పీటీసీల పదవీకాలం ముగిసిన తరువాత ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే వరకు ప్రత్యేక అధికారుల పాలన అమలు చేస్తుంది. స్థానిక సంస్థల సర్పంచ్, ఎంపీటీసీ 7 నెలలు గడుస్తున్నా పంచాయతీ స్థానిక సంస్థ ఎన్నికల నిర్వహణలో ప్రభుత్వం ఆలస్యం చేయడంతో ప్రత్యేక అధికారుల పాలనలో సమస్యలు పరిష్కరించడంలో ప్రత్యేక అధికారులు గ్రామాల్లో సరిగ్గా తిరగడం లేదని, సమస్యలపై దృష్టి పెట్టడం లేదని ప్రజలు పేర్కొంటున్నారు. మండల ప్రత్యేక అధికారితో పాటు గ్రామపంచాయతీలకు పంచాయతీ ప్రత్యేక అధికారులను ప్రభుత్వం ఎనియమించింది. కానీ గెస్ట్ అధికారులకు నియమించడంతో వారి పనుల్లోనే అధికారులు బిజీబిజీగా ఉండడంతో గ్రామాల్లో సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. మండలంలో 10 గ్రామపంచాయతీలు ఉండగా ఒక్కొక్క పంచాయతీకి సర్పంచ్ స్థానంలో ఒక్కొక్క ప్రత్యేకాధికారి నియమించాలి. కానీ మండలంలో గెజిటెడ్ అధికారికి రెండేసి పంచాయతీలకు ప్రత్యేకాధికారులను నియమించారు. అయితే ప్రత్యేక అధికారులుగా నియామకమైన అదికారులు వారి ఒరిజినల్ విధులకు అధిక ప్రాధాన్యత ఇవ్వడంతో ప్రత్యేక అధికారుల సేవలపై అంతగా పటిష్టంచుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. గ్రామాల్లో ప్రజల సమస్యలు వారికి పట్టనట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు పేర్కొంటున్నారు. సర్పంచులు, ఎంపీటీసీలు ఉన్నప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామపంచాయతీలో స్థానికంగా ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లేవారని, ఇప్పుడు ప్రత్యేకాధికారులు సమస్యలను పట్టించుకోవడం లేదని పేర్కొంటున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు జరిగే వరకు ప్రత్యేక అధికారుల పాలన ఇలాగే కొనసాగితే ప్రజల సమస్యలు పరిష్కారం అయ్యేదెలా అని విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు విధులను సక్రమంగా నిర్వహించేలా చూడాలని ప్రజలు కోరు కుంటున్నారు.



**- ఎన్నికలు త్వరగా నిర్వహించాలి...**

స్థానిక సంస్థల ఎన్నికలు త్వరగా నిర్వహిస్తే గ్రామాలలో సమస్యలు పరిష్కార మవు తాయని, అభివృద్ధి కార్యక్రమాలు సక్రమంగా కొనసాగుతాయని ప్రజలు పేర్కొంటున్నారు. ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ఓటరు జాబితా రిజర్వేషన్ ప్రకారంగా సిద్ధం చేయడంతో ప్రజలు స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయోనని ఎదురు చూస్తున్నారు.



# 5న ఇంద్రపార్క్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయండి

*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*

అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్‌లకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, ఈనెల 5వ తేదీన ఇంద్రపార్క్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండి.ఇమ్రాన్ పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రంలో ధర్నాకు సంబంధించిన గోడపత్రికలను ముఖ్య నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇమ్రాన్ మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆటో, క్యాబ్ డ్రైవర్లకు సంవత్సరానికి 12 వేలు, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. కానీ అధికారంలోకి వచ్చి నేటికీ 11 నెలలు కావస్తున్నా ఇచ్చిన హామీను అమలు చేయడం లేదని, మహాలక్ష్మి పథకం పేరుతో వమిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడంతో ప్రయాణికులు ఎవ్వరు ఆటోలు ఎక్కకపోవడంతో ఆటో కార్మికుల కుటుంబాలు గడవడం చాలా కష్టంగా ఉందని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆలోచన చేసి ప్రతినెల ఆటో డ్రైవర్ల కుటుంబాలకు నెలకు 10వేలు ఇచ్చి ఆదుకోవాలని, రవాణా రంగా కార్మిక కోసం సంక్షేమ ఏర్పాటు చేయాలని, 2019 మోటార్ వాహన చట్టాన్ని రద్దు చేయాలని, యాక్సిడెంట్ బీమా 10 లక్షలు చెల్లించాలని, ఆటోలకు రాష్ట్ర ప్రభుత్వమే ఇన్సూరెన్స్ చెల్లించాలని, 50 సంవత్సరాల పైబడిన డ్రైవర్లకు పెన్షన్



సౌకర్యం కల్పించాలని ఇమ్రాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కావున ఈనెల 5వ తేదీన ఇందిరాపార్క్ వద్ద ఆటో యూనియన్ జేఏసీ ఆధ్వర్యంలో జరిగే ధర్నాకు యాదాద్రి భువనగిరి జిల్లా నుండి కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు గనబోయిన వెంకటేష్(రాణా) ప్రధాన కార్యదర్శి సామల భాస్కర్, ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, నాయకులు భూపాల్ రెడ్డి, సింగిరెడ్డి సుధా మోహన్ రెడ్డి, ల్మోణ్, శేఖర, శ్రీహరి, వంశీ, జావీద్, మఖ్బుల్, సాయి, వినయ్, ప్రవీణ్, నరేందర్ రెడ్డి, ఆంజనేయులు, స్వామి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రిలో కార్తీకమాస ప్రత్యేక పూజలు

*యాదగిరిగుట్ట ప్రభాతవార్త:*

ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో కార్తీకమాసం పరిష్కరించుకొని ప్రతి సంవత్సరం భక్తులు స్వామివారి ఆలయంలో సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించడం, కార్తీక దీపాలు వెలిగించి తమ మొక్కులను నెరవేర్చుకోవడం ఆనవాయితీ. అతే తరహాలో ఈ సంవత్సరం కార్తీకమాసం మొదలు కావడంతో రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు అధిక సంఖ్యలో యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామి వారి ఆలయానికి విచ్చేస్తున్నారు. ఈ క్రమంలో భక్తుల సౌకర్యం కొండపైన ఆలయ రాజగోపురం ముందు శివాలయం ముందు కొండ కింద సత్యనారాయణ స్వామి వ్రత మండపం ముందు భక్తులు కార్తీక దీపాలను వెలిగించుటకు వీలుగా ప్రత్యేక ఏర్పాటు చేయడంతో భక్తులు అధిక సంఖ్యలో కార్తీకదీపలు వెలిగిస్తూ తమ మొక్కులను నెరవేర్చుకుంటున్నారు. అలాగే కొండ కింద సత్యనారాయణ స్వామి వ్రత మండపంలో కార్తీక మాసం పురస్కరించుకొని ప్రతిరోజు సుమారు 500 నుంచి 800 వరకు సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహిస్తూ భక్తులు తమ మొక్కులను నెరవేర్చుకుంటున్నారు. కార్తీక మాసం పురస్కరించుకొని స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ ఈవో భాస్కరరావు ఎప్పటికప్పుడు స్వయంగా తిరిగి ఏర్పాట్లను పరిశీలిస్తూ భక్తుల సౌకర్యార్థం కావలసిన ఏర్పాట్లను చేస్తూ భక్తులు సులువుగా స్వామి వారి దర్శనం చేసుకునే విధంగా అన్ని ఏర్పాట్లను చేస్తున్నారు. గత రెండు రోజులుగా సెలవు దినాలు కావడంతో భక్తులు రాష్ట్ర నలుమూలల నుంచి అధిక సంఖ్యలో వచ్చి స్వామివారిని దర్శించుకుంటున్నారు. తమ మొక్కులను నెరవేర్చు కుంటున్నారు. ఆలయ ప్రాంగణాలు, స్వామివారి ప్రసాద విక్రయసాల, స్వామివారి కళ్యాణ కట్ట, స్వామివారి విష్ణు పుష్కరిణి, సత్యనారాయణ స్వామి వ్రత మండపాలు భక్తులు కిక్కిరిసిపోయాయి..



# సదరు సమ్మేళల ఉత్సవాన్ని విజయవంతం చేయాలి

*భువనగిరి రూరల్ ప్రభాతవార్త:*



భువనగిరి పట్టణంలోని వినాయక చౌరస్తాలో ఆదివారం సభా స్థలాన్ని పరిశీలన చేసిన సందర్భంగా శ్రీకృష్ణ యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు పుట్ట వీరేశం యాదవ్ మాట్లాడుతూ.. ఈనెల 9న నిర్వహించే సదర్ పండుగను జిల్లా వ్యాప్తంగా యాదవ సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. 9న స్థానిక సాయిబాబా గుడి నుండి వినాయక చౌరస్తా వరకు భారీ ప్రదర్శనతో ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య రాజకీయ నాయకులతో పాటు రాష్ట్ర నాయకులు బెల్లి చంద్రశేఖర్ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి సిరబోయిన వెంకటేష్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు కౌన్సిలర్ ఒడిచర్ల కృష్ణ యాదవ్, ఊదరి సతీస్ యాదవ్, గుండెబోయిన సురేష్, జిల్లా ఉపాధ్యక్షులు మేకల బాల నరసింహ యాదవ్, జిల్లా కోఆర్డినేటర్ అవిశెట్టి రమేష్ యాదవ్, టౌన్ అధ్యక్షులు మర్రి పాండు యాదవ్, పట్టణ కార్యదర్శి అవిశెట్టి పాండు యాదవ్ పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేసిన మాజీ సర్పంచ్ కల్లూరి ప్రభాకర్ రెడ్డి

*తుర్కపల్లి ప్రభాతవార్త:*



తుర్కపల్లి మండల కేంద్రంలో ఇటీవవల అనారోగ్యంతో మృతి చెందిన పుల్లెంల భాస్కర్ దశదినకర్మకు వెంకటాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ కల్లూరి ప్రభాకర్ రెడ్డి రూ.5వేలను స్థానిక నాయకుల సహాయంతో మృతుని కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో తుర్కపల్లి గ్రామశాఖ అధ్యక్షులు బోయిని సత్తయ్య, మాజీ కోఆప్షన్ మహమ్మద్ యాకుబ్, సీనియర్ నాయకులు గుండెబోయిన రమేష్, పుట్ట కృష్ణ, మహమ్మద్ అష్పాక్, కూరెళ్ల బాలాచారి, రాజు చారి, నాగపూరి రాంబాబు, జీవిలికపల్లి నాగరాజు, పుల్లెంల రాము, పుల్లెంల లక్ష్మీకాంత్, నాగపూరి రవీందర్, ఎర్ర నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# కావేరి సీడ్ వారి హైబ్రిడ్ వరి ప్రదర్శన క్షేత్రం

*రాజాపేట, నవంబర్ 3 ప్రభాతవార్త :*

రాజాపేట మండలం సోమరం గ్రామం రెవెన్యూ పరిధిలో ఆదివారం రైతు శీలం గోపాల్‌రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో కావేరి హైబ్రిడ్ వరి రకం కేపీహెచ్ 468 మీద ప్రదర్శన క్షేత్రాన్ని కంపెనీ యాజమాన్యం నిర్వహించారు. ప్రస్తుత పరిస్థితులలో వ్యవసాయ రంగంలో రైతులు అధిక దిగుబడులు సాధించడానికి నూతన విధానాన్ని, వ్యవసాయ పద్ధతులను వివరించారు. ఇతర రకం వరి విత్తనాల కంటే కావేరి సీడ్ వారి నూతన వంగడాలు అధిక దిగుబడులు సాధిస్తున్నాయని కంపెనీ యాదాద్రి భువనగిరి జిల్లా సేల్స్ ఆఫీసర్ పరశురాములు తెలిపారు. ఈ ప్రదర్శన క్షేత్రంలో శీలం గోపాల్‌రెడ్డి, శీలం మాధవరెడ్డి, రాజయ్య, సుదర్శన్, కమలాకర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పొన్నుస్వామి క్రిమిసంహారక మందుల విక్రయాలపై పర్యవేక్షణ ఏది..!?

**-వ్యాట్, జీఎస్టీ, సర్చార్జిలా చెల్లింపులు లేవు**

**-అతని వ్యాపారం కోసం సహకరిస్తున్నది ఎవరు?**

**-జిల్లా అధికారుల పర్యవేక్షణ లోపం రైతులకు శాపం**

**-తీవ్రంగా నష్టపోతున్న ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ యజమానులు**

**-కొడవటంచలో మరో బ్రాంచ్ ప్రారంభానికి సిద్ధం**

**-నిషేధిస్తారా..!?కొనసాగిస్తారా..!?**

**-పొన్నుస్వామి ఉచ్చుకు రైతులు**

**-రోజంతా మూసివేత.. అరగంటలోపే విక్రయాలు**

చిట్యాల, నవంబర్ 03, ప్రభాతవార్త

పొన్నుస్వామి ఉచ్చుకు నిత్యం రైతులు బలవుతూనే ఉన్నారు. వర్షాకాలం సీజన్ వచ్చిందంటే పొన్నుస్వామి క్రిమిసంహారక మందుల విక్రయాలు నిత్యం కొనసాగుతూనే ఉంటాయి.పర్యవేక్షించాల్సిన జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు అక్రమ వ్యాపారాలను నిషేధించకుండా చోద్యం చూడడం పరిపాటిగా మారుతుంది. జిల్లా వ్యాప్తంగా ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ షాపులపై పర్యవేక్షణ, దాడులు జరుపుతూ నిషేధిత మందులు విక్రయిస్తే లైసెన్సుల రద్దులు చేయడం జరుగుతూ ఉంటుంది. ఇంతవరకు బాగానే ఉన్నా పొన్నుస్వామి విక్రయిస్తున్న క్రిమిసంహారక మందుల అక్రమ విక్రయాలపై ఎందుకు పర్యవేక్షణ కొరబడుతుందని ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ యజమానుల ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. క్రిమసంహారక మందుల విక్రయాలపై యజమానులు వివిధ రకాలైన పన్నులు ప్రభుత్వానికి చెల్లిస్తూ ఉంటారు. అయితే ప్రభుత్వానికి ఎలాంటి పన్నులు చెల్లించకుండా నిషేధిత మందులను విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్న పొన్నుస్వామి వ్యాపారంపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నలు సర్వత్రా వ్యక్తం అవుతున్నాయి. ఐఎస్ఐ ముద్రలు కలిగిన క్రిమిసంహారక మందులు విక్రయిస్తూ ప్రభుత్వానికి పన్నులు చెల్లిస్తున్న తమకు అనేక ఆంక్షలు విధిస్తూ వ్యాపారస్తులపై నియమ నిబంధనలు పాటిస్తూ, అక్రమ వ్యాపారస్తులపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని మండిపడుతున్నారు. ఈ నేపథ్యంలో గతంలో నిషేధిత మందులు విక్రయిస్తూ, రైతులను మోసం చేస్తున్న పొన్నుస్వామి రేగొండ మండలం కొడవటంచలో మరో బ్రాంచి ప్రారంభించేందుకు సిద్ధపడుతున్నట్లు తెలుస్తోంది. అతని అక్రమ వ్యాపారంపై అధికారులు ఎందుకు ఉదాసీనత చూపుతున్నారు. అతనికి ఎవరి అండదండలు ఉన్నాయి అనే ప్రశ్నలు జిల్లా వ్యాప్తంగా ఉన్న పెస్టిసైడ్స్ యజమానులను లేవనెత్తుతున్నాయి.అయితే గతంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వంలో కేవలం హైదరాబాద్ కే పరిమితమైన అతని వ్యాపారం ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లా, మండలాల కేంద్రాలకు విస్తరించడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. పలు సంస్థలు, ల్యాబ్ల ద్వారా అనేక పరిశోధనల అనంతరం క్రిమిసంహారక మందులు తమ షాపుల్లోకి చేరుకుంటాయని, వాటికి అనేక రకాల పన్నులను ప్రభుత్వానికి చెల్లిస్తూ ఉంటారు. పొన్ను స్వామి విక్రయించే క్రిమిసంహారక మందులు ఏలాంటి పరిశోధనలు లేకుండా, పన్నులు చెల్లించకుండా విక్రయిస్తున్నప్పటికి నిషేధిత మందులను ఎందుకు నిలిపివేయడం లేదని మండిపడుతున్నారు. ఒకప్పుడు హైదరాబాదు నగరానికి పరిమితమైన పొన్నుస్వామి క్రిమిసంహారక మందుల విక్రమాలు ప్రస్తుతం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఏటూరునాగారం, చెల్పూరు, ములుగు, నేడో..రేపో..రేగొండ మండలం కొడవటంచలో మరో బ్రాంచ్ని ఏర్పాటు చేస్తున్నట్లుగా సమాచారం.ఏడాదికి సరిపోయే మందుల విక్రయాలు: పొన్నుస్వామి వద్ద రైతులు పత్తి,మిర్చి పంటలకు ఏడాదికి సరిపోయే క్రిమిసంహారక మందులను ఒకేసారి విక్రయిస్తూ ఉంటారని పలువురు చెబుతున్నారు. దీంతో ప్రభుత్వాలకు పన్నులు చెల్లించే ఫర్టిలైజర్, పెస్టిసైడ్స్ యజమానుల వ్యాపారాలు పూర్తిగా నష్టపోయి కుటుంబాలు గడవక ఆత్మహత్యలకు దారి తీసే పరిస్థితులు నెలకొన్నాయని వ్యాపారస్తులు వాపోతున్నారు. అన్ని రకాల మందులను సమ్మిళితం చేసి, విక్రయించే మునుస్వామి క్రిమసంహారక మందులపై నిషేధాజ్ఞలు కొనసాగించాలని వ్యాపారస్తులు డిమాండ్ చేస్తున్నారు. వీటి పిచికారి వల్ల భవిష్యత్తులో భూములకు గాని, పంటలకు గాని, పిచికారి చేసే వ్యక్తులకు గాని ప్రమాదం వాటిల్లే పరిస్థితులు నెలకొనే ప్రమాదం ఉందని పలువురు శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. అయితే పొన్నుస్వామి షాపులు పొద్దంతా మందులు విక్రయించకుండా, ఉదయం 7:00 నుండి 8 గంటల వరకు విక్రయించి, అనంతరం షాపులను మూసి వేస్తారని, అప్పటికే రైతులు క్రిమిసంహారక మందుల కోసం బారులు తీరి ఉంటారని చెబుతున్నారు. ఇలాంటి అక్రమ వ్యాపారాలను ప్రభుత్వం, జిల్లా సంబంధిత శాఖ అధికారులు దాడులు జరిపి, సీజ్ చేయాలని, అతనిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని వ్యాపారస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# సిఎంఆర్ ధాన్యం దిగుమతిపై మిల్లర్ల సమస్యలు పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్కు వినతి పత్రం అందజేత**

**బ్యాంకు గ్యారంటీలు ఇవ్వలేము**

**మిల్లర్ల పాత బకాయిలు చెల్లించాలి**


**క్వింటాలుకు రూ.200లు ఇన్సెంటివ్స్ ఇవ్వాలి**

**రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ములుగు**

**జిల్లా నూతన అధ్యక్షులు బాదం ప్రవీణ్**

*ములుగు, నవంబర్ 3, ప్రభాతవార్త :*

2024, 2025 ఖరీఫ్ సీజన్ సిఎంఆర్ ధాన్యం దిగుమతుల విషయంలో మిల్లర్లు ఎదుర్కొనే సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరుతూ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా నూతన అధ్యక్షుడు బాదం ప్రవీణ్ జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సీజన్లో మిల్లర్స్ సిఎంఆర్ ధాన్యం దిగుమతి చేసుకోవడంలో అనాసక్తిగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు. ఈ సంవత్సరం ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సన్న బియ్యం సేకరణలో ఎన్నో సవాళ్లను రైస్ మిల్లర్స్ ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన తెలిపారు. ఇందులో ముఖ్యంగా సన్న ధాన్యం యొక్క తేమ శాతం గతంలో మాదిరిగా 17 శాతం కాకుండా 14 శాతం ఉన్నప్పుడు మాత్రమే మిల్లింగ్ చేయడం సాధ్యపడుతుందని లేనిచో ధాన్యం మొత్తం రంగు మారి సిఎంఆర్ కు పనికి రాకుండా పోతుందని అన్నారు. అలాగే గతంలో లాగా 67 కేజీల బియ్యాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఇవ్వలేమని, దీనికి సంబంధించిన తరుగుదలకు గాను స్పెషల్ ఇన్సెంటివ్స్ క్వింటాలు బియ్యానికి రూ. 200 ఇస్తేనే దిగుమతి చేసుకుంటామని ఆయన తెలిపారు. ఎఫ్ఏక్యూ ప్రమాణాలను తప్పకుండా పాటించవలెనని, బియ్యం సేకరణ కూడా వెనువెంటనే ప్రారంభించినట్లయితే నాణ్యత ప్రమాణాల విషయంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తవని, అలాగే జిల్లాలోని ప్రతి ఒక్క ధాన్యం సెంటర్ నుండి ధాన్యంను ప్రతి ఒక్క రైస్ మిల్లుకు పంపేలా విధానాన్ని రూపొందించాలని ఆయన వినతి పత్రంలో కలెక్టర్ ను కోరారు. ధాన్యం సేకరణకు సంబంధించి తప్పకుండా పాత గన్నీ సంచులను మాత్రమే వాడేలా చర్యలు తీసుకోవాలని, ఎట్టి పరిస్థితులలోను ధాన్యం సేకరణకు కొత్త గన్నీని ఉపయోగించరాదని, అలాగే బియ్యం సేకరణ మొదలైన తదుపరి రోజు నుండి గన్నీ సేకరణ కూడా ప్రారంభించాలని, ఇలా చేసినట్లయితే గన్నీ కొరత అనేది ఉండదని, మరియు రైస్ మిల్లర్ల వద్ద ధాన్యం గన్నీ పాడవకుండా ఉంటుందని అన్నారు. అలాగే రైస్ మిల్లర్లకు రావాల్సిన పాత బకాయిలు మరియు డ్రైఏజ్, కస్టోడియన్ చార్జీలు ఇవన్నీ తప్పకుండా చెల్లించాలని, లేని పక్షంలో రైస్ మిల్లర్లు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటారని, పాత గన్నీ ధరను మార్కెట్ ధర ప్రకారం రూ. 12 లు నిర్ణయించాలని తెలిపారు. ఒక వేళ సెంటర్ నుండి ధాన్యం కొత్త గన్నీలలో పంపించినట్లయితే దానిని రైస్ మిల్లరు పాతగన్నీగా పరిగణించాలని, ఈ గన్నీల విషయంలో సరైన నిర్వహణ లేకపోతే బియ్యం సేకరణలో మిల్లర్లు కాప్తా మరియు ఇతరత్రా సమస్యలు ఎదుర్కోవలిసి వస్తుందని తెలిపారు. జీవో ఎం.ఎస్ నెంబర్ 21 లో తప్పనిసరిగా రైస్ మిల్లుల్లో సార్టెక్స్ మిషన్ తప్పనిసరి అని తెలియజేసినారని, కానీ ఈ సార్టెక్స్ మిషన్స్ ఏర్పాటు చేయాలంటే ప్రస్తుతం ఉన్న ఎల్టీ లిమిట్ 125 హెచ్పి సరిపోదని, దీనిని 180 పెంచినప్పుడు మాత్రమే సార్టెక్స్ మిషన్స్ ఏర్పాటు చేయగలమని బాదం ప్రవీణ్ కలెక్టర్ కు తెలిపారు. సిఎంఆర్ ధాన్యానికి సంబంధించి రైస్ మిల్లర్స్ ములుగు జిల్లా తరఫున ఎటువంటి బ్యాంకు గ్యారంటీని ఇవ్వలేమని నిర్మోహమాటంగా తెలియజేస్తున్నామని అన్నారు. ఎందుకనగా ములుగు జిల్లాలో దాదాపు ఏజెన్సీ ప్రాంతంలో (1/70) ఉన్నదని, ఈ విషయంలో ములుగు జిల్లాకు తప్పకుండా మినహాయింపు ఇవ్వాలని ఆయన కోరారు.




# గత 30 సంవత్సరాలుగా ప్రజా సేవలో ఉన్నాం..

**మా ఇద్దరి జీవితాలు ప్రజా సేవకే అంకితం..**

**-మారుమూల ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కోసం ఉద్యమించాం..పనిచేసాం..**

**-మరక లేకుండా పనులు చేసాం..కావాలని తప్పుడు సమాచారం ఇచ్చి అన్నలను తప్పుదోవ పట్టిస్తున్నారు.**

**-పలిమేల మండల ప్రజలకు మమ్మల్ని దూరం చేయడానికి కొందరు కుట్రలు చేస్తున్నారు..ప్రకటనపై మవోయిస్టులు పునరాలోచన చేయాలి**

**-పలిమేల(మాజీ సర్పంచ్) బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు జవ్వాజి తిరుపతి**

*పలిమేల(కాటారం), నవంబర్ 03, ప్రభాతవార్త*

నా భార్య నేను కలిసి గత 30 సంవత్సరాలుగా మారుమూల ప్రాంత అభివృద్దే ధ్యేయంగా ప్రజాసేవ చేస్తున్నామని ఏనాడు కూడ మాపై చిన్న ఫిర్యాదు కూడా రాకుండా సేవ చేశామని పలిమేల మండల బిఆర్ఎస అధ్యక్షుడు(మాజీ సర్పంచ్) జవ్వాజి తిరుపతి అన్నారు. 1995లో వార్డు సభ్యునిగా మొదలైన జీవితం పలిమేల ప్రాంత ప్రజల ఆశీర్వాదంతో 2001 నుండి 2006 వరకు నా భార్య పుష్పలత సర్పంచ్గా 2006 నుండి 2013 వరకు నేను సర్పంచ్గా మళ్ళీ 2019 నుండి 2024 వరకు నా భార్య సర్పంచ్గా ఉమ్మడి మహాదేవపూర్ మండలానికి 8 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా, ప్రస్తుతం 5 సంవత్సరాలుగా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షునిగా అటు ప్రతిపక్షంలో ఉన్నా అధికార పక్షంలో ఉన్నా మారుమూల పలిమేల ప్రాంత అభివృద్ధి, పేద ప్రజల సంక్షేమం కోసమే పని చేసామని గుర్తు చేశారు. ప్రస్తుతం నేతకాని కుల సంఘానికి ఒక విభాగానికి రాష్ట్ర అధ్యక్షునిగా కూడా ఉన్నానని ఎన్నో ఉద్యమాలలో ప్రజల కోసం పోరాడానని అన్నారు. కొందరు పనిగట్టుకుని ప్రజలలో మంచి పేరు ప్రఖ్యాతులు ఉన్న మాపై అటు ప్రజలకు మా ప్రాంతానికి దూరం చేయడానికి కుట్ర చేసి మావోయిస్టులకు తప్పుడు సమాచారం ఇచ్చారని, దీనిపై అన్నలు పునరాలోచన చేయాలని ఈ సందర్భంగా కోరారు. మొదటి నుండి కూడా పలిమేల ప్రాంత అభివృద్ధిలో భాగస్వామ్యం వహించామని, కట్టె కాలేవరకు కూడా ఆ ప్రాంతం మరియు ప్రజల అభివృద్ధి కోసమే పని చేస్తామని అన్నారు. ఈ ప్రకటన ఎవరిని ఛాలెంజ్ చేసినట్టు కాదని, మా మనోభావాలు దెబ్బతీసే ప్రయత్నంలో బాధతో పునరాలోచించాలని వేడుకుంటున్నామని జవ్వాజి తిరుపతి తెలిపారు.

# మృతుని కుటుంబానికి పరామర్శ

**- రూ.26వేలు ఆర్థికసాయం అందించిన కాంగ్రెస్ నాయకులు రఘుపతిరెడ్డి**

*శాయంపేట, ప్రభాతవార్త, నవంబరు 03:*

శాయంపేట మండలం ప్రగతి సింగారం గ్రామానికి చెందిన తాళ్ల భిక్షపతి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బోనపల్లి రఘుపతిరెడ్డి ఆదివారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం రూ. 26వేల ఆర్థిక సహాయాన్ని మృతుడు భిక్షపతి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు వైద్యుల ఆదిరెడ్డి, మోరె రాజయ్య, మోరె శ్రీను, కూరాకుల రాజు, బుగులు రవి, గాదం సదయ్య, పోలపల్లి అశోక్, వైద్యుల వెంకట్రెడ్డి, మూలగుండ్ల సందీప్రెడ్డి గంగాడు సుధాకర్రెడ్డి, పెద్దిరెడ్డి రాజిరెడ్డి, కోసరి కట్టన్న, పిట్టల సంజీవయ్య, ఎలమంచి జయపాల్రెడ్డి, మోరె నరేష్, భూక్య శ్రీనివాస్, బల్ల రమేష్, అల్లే కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన సీపీ

*పోచమ్మమైదాన్ కార్పొరేషన్ ప్రభాతవార్త :*

వివాహ కార్యక్రమానికి హాజరయ్యేందుకు ఆదివారం మడికొండలో హెలిప్యాడ్‌కు చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిని వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.



## కుమార్‌గౌడ్‌ను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే రాజయ్య

*రఘునాథపల్లి, నవంబరు 3 ప్రభాతవార్త :*

మండలకేంద్రానికి చెందిన మాజీ ఎంపీపీ ఎర్రోళ్ల కుమార్‌గౌడ్ బీఆర్ఎస్ పార్టీ మండల ఇన్‌చార్జిగా నియమితులయ్యారు. ఈమేరకు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య ఆదివారం కుమార్‌గౌడ్‌కు శాలువా కప్పి బోకే అందించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కుమార్‌గౌడ్ మాట్లాడుతూ తనను బీఆర్ఎస్ పార్టీ మండల ఇన్‌చార్జిగా నియమించడంతో తనపై బాధ్యత పెరిగిందని, మండలంలో పార్టీ మరింత అభి వృద్ధి చెందేందుకు తన వంతు కృషిచేస్తానని అన్నారు. ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# వరంగల్ వార్త

## దేవాదుల పైపు లీకేజీ.. ఎగసిపడ్డ నీరు

**- అధికారుల నిర్లక్ష్యం వల్ల భారీ మొత్తంలో నీరు వృదా**

**- పట్టించుకోని దేవాదుల అధికారులు**

**- పంట పొలాల్లోకి నీరు చేరడంతో ఆవేదన వ్యక్తం చేస్తున్న రైతులు**

*శాయంపేట, ప్రభాతవార్త, నవంబరు 03:*

శాయంపేట మండలం పెద్దకోడెపాక గ్రామ శివారులోని సున్నపురాళ్ల గడ్డ సమీపంలో దేవాదుల పైపులైన్ లీకేజీ అయి సుమారు 100 మీటర్ల ఎత్తులో నీరు ఎగసిపడుతోంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం దేవాదుల అధికారులు పర్యవేక్షణ లేకపోవడంతో లీకేజీలు తరచూ జరుగుతున్నాయని వాపోయారు. ఈ లీకేజీ వల్ల వరి పంట పొలాల్లో భారీగా నీరు చేరి పంట నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



నీరు పైకి ఎగసిపడుతుంటే పక్కనే 220 కెవి విద్యుత్ తీగలు ఉన్నాయని, దీనివల్ల భయంతో ప్రాణాలను గుప్పిట్లో పెట్టుకొని ఉన్నామని పేర్కొన్నారు. ఆరుగాలం కష్టపడి రేపో మాపో పంట చేతికి వచ్చే సమయంలో పంట పొలాల్లో నీరు చేరి కోత కోసేందుకు అణువుగా లేకుండా పోతుందని తమ బాధను వెళ్లబోసుకుంటున్నారు. ప్రభుత్వం వెంటనే నష్టం జరిగిన పంట పొలాలను పరిశీలించి రైతులను ఆదుకోవాలని కోరారు. సంబంధిత ఉన్నతాధికారులు పర్యవేక్షణ లేనందున ఈ లీకేజీ కారణమైందని, వెంటనే నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలు చేపట్టాలని రైతులు జిల్లా అధికారులను కోరుతున్నారు.

# పార్టీలు మారడంలో మెరుపువీరుడు కడియం..!

**- బిడ్డ రాజకీయ స్వలాభంకోసమే కాంగ్రెస్‌లోకి**

**- రేవంత్‌రెడ్డి ప్రభుత్వ పథకానికి సూత్రధారే కడియం**

**- మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

పూటకో పార్టీ మార్చడంలో మెరుపువీరుడు హ్యాట్రిక్ సాధించిండు కడియం శ్రీహరి అని, బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య విమర్శించారు. జనగామ జిల్లాకేంద్రంలోని యశ్వంతాపూర్ గ్రామంలోగల బీఆర్ఎస్ జిల్లాపార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో స్టేషన్‌ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య మాట్లాడుతూ కేటీఆర్‌పై కడియం శ్రీహరి చేసిన నిరాధారమైన ఆరోపణలను ఖండిస్తున్నట్లు తెలిపారు. కడియం శ్రీహరి పూటకో పార్టీ మార్చడంలో మెరుపువీరుడు హ్యాట్రిక్ సాధించాడు అని, టీడీపీ నుంచి బీఆర్ఎస్‌పార్టీకి బీఆర్ఎస్ పార్టీనుంచి ఈరోజు కాంగ్రెస్‌పార్టీలోకి మారిన హ్యాట్రిక్ వీరుడు అని ఎద్దేవాచేశారు. నమ్మిన ఎన్‌టీఆర్, చంద్రబాబు, కేసీఆర్ లకు వెన్నుపోటు పొడిచిన మహాఘనుడు కడియం శ్రీహరి అని ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీ జెండాపై గెలిచిన కడియం శ్రీహరి బిడ్డ రాజకీయ స్వలాభం కోసం, వందకోట్లకు అమ్ముడుపోయిన దుర్మార్గుడు కాంగ్రెస్‌పార్టీలోకి వెళ్లారని ఆరోపించారు. కేసీఆర్‌కు ప్రపంచంలో ఎవరూ చేయలేని నమ్మకద్రోహాన్ని కడియం శ్రీహరి మూటగట్టుకున్నారన్నారు. కేసీఆర్ ఆస్తులు ఎంతా అని అడుగుతున్న కడియం శ్రీహరి 1992కు ముందు ఎన్ని ఆస్తులు ఉన్నాయో చెప్పాలని ఈసందర్భంగా రాజయ్య డిమాండ్‌చేశారు. పదినెలలకే కాంగ్రెస్ ప్రభుత్వం అట్టర్‌ప్లాఫ్ అయ్యిందన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో ఓ వైపు బీఆర్ఎస్ కార్యకర్తలను మోసం చేసిన ఆయన కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘకాలంగా ఉంటున్న సింగపురం ఇందిరను తొక్కే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఇక రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పతనం కావడానికి కడియం శ్రీహరే సూత్రదారి అవుతాడన్నారు. త్వరలోనే పార్టీ ఫిరాయించిన స్థానాల్లో ఉప ఎన్నికలు రానున్నాయని, ఆ ఎన్నికల్లో కడియం శ్రీహరి చిత్తుగా ఓడిపోవడం ఖాయమని తాటికొండ రాజయ్య ధీమా వ్యక్తంచేశారు. ఇకపై కేటీఆర్, కేసీఆర్‌పై విమర్శలు చేస్తే ఖబడ్దార్ అని, టీఆర్ఎస్ పార్టీ నాయకులు నియోజకవర్గంలో తిరగకుండా చేస్తారని ఈసందర్భంగా రాజయ్య హెచ్చరించారు. సమావేశంలో కొమురవెల్లి దేవస్థానం మాజీ చైర్మన్ సెవెల్లి సంపత్, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## గ్రామ సభలోను ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక చేయాలి

**బీఆర్ఎస్ సర్వాపూర్ గ్రామ కమిటి అధ్యక్షుడు సుధాకర్**

*నడికూడ,ప్రభాతవార్త:*

ఇందిరమ్మ ఇళ్ల గ్రామ సభలో ఎంపిక చేయాలని నడికూడ మండలం సర్వాపూర్ బీఆర్ఎస్ గ్రామ కమిటి అధ్యక్షుడు దండు సుధాకర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వం కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో కొత్తగా ఏర్పడిన తర్వాత ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసే దిశలో అడుగులు వేస్తుందని అట్టి ఇండ్లను స్తానిక ఎమ్మెల్యే అన్ని గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించి అర్హులైన నిరుపేదలను గుర్తించి ఎంపిక చేయాలన్నారు. కాని స్తానిక నాయకులు ఇండ్లను ఆసరాగా చేసుకొని ఆమాకయ ప్రజల దగ్గర నుండి డబ్బులు వసూలు చేసే కార్యక్రమాలు చేస్తున్నారని ఆరోపిం చారు. రాజకీయ పార్టీలకు అతీతంగా కార్యకర్తలకు కాకుండా నిజమైన నిరుపేదలకు ఇండ్లు కెటాయింపు జరగాలంటే గ్రామ సభల ద్వారానే ఎంపిక జరగాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పారదర్శకంగా జరగకపోతే నిరుపేదల పక్షాన నిలబడి ఇండ్ల పంపిణీలో నిరుపేదలకు న్యాయం జరిగే వరకు పోరాడుతామని ఆయన అన్నారు.



# ఉపాధ్యాయులు ఈనెల6లోపు నమోదు చేసుకోవాలి

**-జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌భాషా**

*జనగామ టౌన్, నవంబరు 3 ప్రభాతవార్త :*

ఉపాధ్యాయుల నియోజకవర్గాలలో ఓటర్లుగా నమోదు చేసుకునే అర్హతపై ఉపాధ్యాయులకు జీఓ నెం.49లో గుర్తింపు పొందిన విద్యాసంస్థల జాబితా ఇవ్వడం జరిగిందని, దీనిలో ఎవరు అర్హులయ్యారో వివరంగా ఉన్నట్లు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్నత, విజ్ఞాన, వాణిజ్య, ప్రొఫెషనల్, టెక్నాలజికల్ కళాశాలలు (ఉదాహరణకు నల్సార్, ఐఎస్‌బీ, ట్రిపుల్‌ఐటీ, నిఫ్ట్ విశ్వవిద్యాలయ కళాశాలలు) ఉన్నాయన్నారు. ప్రభుత్వం గుర్తించిన అన్ని ప్రభుత్వ సంస్థలు కింది కేటగిరిలలో ఉన్న విద్యాసంస్థల వివరాలు ఉన్నాయి.. ఉన్నత పాఠశాలలు, ప్రత్యేక పాఠశాలలు(మందకృత్తి, మానసిక వికలాంగులు, దృష్టిలోపాలు ఉన్నవారు, శారీరక వికలాంగులు, సంస్కార పాఠశాలలు, ప్రాచీన పాఠశాలలు), పండిట్ శిక్షణ కళాశాలలు, భౌతిక విద్య కళాశాలలు, జూనియర్ కళాశాలలు, ప్రాచీన కళాశాలలు, సంస్కృత కళాశాలలు, ప్రగతిశీల సంస్కృత పాఠశాలలు, జిల్లా విద్య, శిక్షణ సంస్థలు, ఏకీకృత విద్యా పాఠశాలలు, సంగీత, నృత్య కళాశాలలు, వృత్తి సంబందిత జూనియర్ కళాశాలలు, ప్రాచీన ఉన్నత పాఠవాలలు, అరబిక్ ఉన్నత పాఠశాలలు, అరబిక్ కళాశాలలు, జవహర్ నవోదయ విద్యాలయాలు, తెలంగాణరాష్ట్ర రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్ సొసైటీ, తెలంగాణ సామాజిక సంక్షేమ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్, తెలంగాణ గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్, మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ బీసీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ పర్యవేక్షణలోని విద్యాసంస్థలు, అలాగే పాలిటెక్నిక్ కాలేజీలు, పారిశ్రామిక శిక్షణ సంస్థలు, రాష్ట్ర మోడల్ పాఠశాలలు, కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాలు, ప్రభుత్వ గుర్తింపు పొందిన అన్ని ఆంగ్లో ఇండియన్ పాఠశాలలో అర్హత కలిగిన ఉపాధ్యాయులు వరంగల్, ఖమ్మం, నల్గొండ టీచర్స్ ఎమ్మెల్సీ నియోజకవర్గంలో ఈనెల 6వ తేదీ లోపు నమోదు చేసుకోవాలని కలెక్టర్ కోరారు.



# కాంగ్రెస్‌పార్టీని విమర్శించడం బీజేపీ చేతగాని తనానికి నిదర్శనం

## -మాజీ ఎంపీ రవీంద్రనాయక్




*జనగామ, నవంబరు 3 ప్రభాతవార్త :*

పదేళ్లుగా లక్షలాది కోట్లు దోచుకొని రాష్ట్రాన్ని అప్పులకుప్పగా చేసిన కేసీఆర్, ఆయన కుటుంబానికి తెలంగాణ ఏటీఎం అని కేంద్ర, రాష్ట్ర బీజేపీ నాయకులు అనేకసార్లు కేసీఆర్‌కుటుంబంపై చర్యలు ఉంటాయని ప్రగల్బాలు పలికి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడం వారి చేతగాని తనానికి నిదర్శనం అని మాజీ ఎంపీ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రవీంద్రనాయక్ అన్నారు. జనగామ జిల్లాకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కొత్తగా ప్రారంభం కానీ కనీసం డీపీఆర్‌కూడా తయారులేని మూసి బ్యూటిఫికేషన్ ప్రాజెక్టులో లక్షకోట్ల అవినీతి జరిగిందని, బలహీనమైన అధ్యక్షుడుగా ఉన్న బీజేపీ నాయకత్వం పదే పదే రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించడం పిల్లపుట్టకముందే కుల్ల కుట్టిందన్నట్లుగా బీజేపీ వారి వ్యవహారం ఉందని ఎద్దేవా చేశారు. కాగ్ రిపోర్టులో కేసీఆర్ ప్రభుత్వం చేసిన ఆర్తిక అవినీతి విధ్వంసంపై చర్యలు తీసుకోవాలన్నను పదేళ్లుగా బీజేపీ నాయకులు చర్యలు ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు. కేసీఆర్ కుటుంబంపై ఉచ్చు ఎందుకు బిగించలేదో సమాధానం చెప్పాలని లేకుంటే బీజేపీనాయకులు కేసీఆర్‌చేసిన అవినీతిలో భాగస్వాములేనని భావించాల్సి వస్తుందన్నారు. పదినెలల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో అవినీతికి తావులేకుండా బీఆర్ఎస్ పాలనలోకుప్పకూలిన ఆర్థిక వ్యవస్థను సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో గాడినపెట్టి మహత్తరమైన కార్యక్రమాలను చేపట్టారని వారి ప్రభుత్వం చేసేకృషిని అభినందించేది పోయి ఆరోపణలు చేయడం సరికాదన్నారు. సమావేశంలో పీసీసీ సభ్యులు చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్‌చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, మార్కెట్ డైరెక్టర్ బానోతు బన్నీ, జనగామ జిల్లా మహిళ అధ్యక్షురాలు బడికె ఇందిర, ఎస్సీ సెల్ జాయింట్ కన్వీనర్ మిద్దెపాక సిద్దులు, సీనియర్ కాంగ్రెస్‌నాయకులు బడికెక్రిష్ణస్వామి, మోటె శ్రీనివాస్, సోషల్‌మీడియా ఇన్‌చార్జి దాసరిక్రాంతి, రహమాన్, యూత్‌నాయకులు బత్తిని నిఖిల్, రెడ్డబోయిన మహేష్ పాల్గొన్నారు.

# జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి, దేవరుప్పుల, తరిగొప్పుల, లింగాలఘణపురం

## సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన ఈదులకంటి రవీందర్‌రెడ్డి

*రాయపర్తి, నవంబరు 3 ప్రభాతవార్త :*



సీఎం రేవంత్‌రెడ్డి తోపాటు పీసీసీ అధ్యక్షుడిని మర్యాదపూర్వకంగా కలిసినట్లు రాయపర్తి మండలపార్టీ అధ్యక్షులు ఈదుల కంటి రవీందర్‌రెడ్డి తెలిపారు. ఆదివారం నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం సీఎం రేవంత్‌రెడ్డిని అలాగే కొత్తగా ఎన్నికైన పీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించినట్లు రవీందర్‌రెడ్డి తెలిపారు.

## శ్రీసోమేశ్వర స్వామికి వెండిచత్రం, చామరాం సమర్పణ

*పాలకుర్తి, నవంబరు 3 ప్రభాతవార్త :*



పాలకుర్తి మండలకేంద్రంలోని శ్రీ సోమేశ్వర స్వామివారికి 933గ్రాముల మిశ్రమ వెండితో తయారుచేసిన చత్రం, చామరాం ను భక్తుడు ఆదివారం ఆలయానికి సమర్పించినట్లు ఆలయ ఈవో మోహన్‌బాబు తెలిపారు. శ్రీ సోమేశ్వర స్వామివారికి ప్రతినెలా నిర్వహించే ఆరుద్రోత్సవ కార్యక్రమంలో పూనః పూజలు లో ఉపయోగించడానికి ఆలయ ముఖ్య అర్చకుడు దేవగిరి అనిల్‌శర్మ సూచనతో వరంగల్‌కు చెందిన కాసం శివకుమార్ పద్మ, మహేష్ మౌనిక, మహిక కుటుంబ సభ్యులు స్వామివారికి లక్షరూపాయల విలువైన మిశ్రమ వెండి చత్రం, గొడుగు చామరాం విసనకర్ర ఆలయానికి సమర్పించినట్లు ఈవో తెలిపారు. ఈకార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ కొత్తపల్లి వెంకటయ్య, అర్చకులు దేవగిరి అనిల్‌శర్మ, నాగరాజు, సిబ్బంది సరోజిని తదితరులు పాల్గొన్నారు.

## పలువురి కుటుంబాలనుపరామర్శించిన బబ్బూరి శ్రీకాంత్

*దేవరుప్పుల, నవంబరు 3 ప్రభాతవార్త :*



దేవరుప్పుల మండలంలోని పలు గ్రామాల్లో మరణించిన మృతులకుటుంబాలను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాల మేరకు బీఆర్ఎస్ జిల్లా నాయకులు బబ్బూరి శ్రీకాంత్‌గౌడ్ ఆదివారం పరామర్శించారు. చిన్నమదూరు గ్రామంలోని కాముని నర్సింహస్వామి తల్లి, మాదాపురం గ్రామంలో పందెనబోయిన మల్లేశ్, రామరాజుపల్లిలో ఉప్పునూతుల ఆనంద్ మరణించగా వారి కుటుంబ సభ్యులను బబ్బూరి శ్రీకాంత్‌పరామర్శించారు. కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్‌గౌడ్, నాయకులు కోతి ప్రవీణ్, ఎండి.కాశీం, జోగుసోమనర్సయ్య, అలకుంట్ల యాదగిరి, బండి నరసింహులు, మైదం జోగేశ్వర్, మాచర్ల బాబు, కారుపోతుల యాదగిరి, ఐలయ్య, దాట్ల యాకన్న, దశరథ, ఉప్పునూతుల నాగరాజు, తోకల రాజు, వినయ్, రాజు, భరత్, మధు పాల్గొన్నారు.

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి

### గతంలో కేటాయించిన ఇందిరమ్మ ఇళ్ల పెండింగ్ బిల్లులు చెల్లించాలి

*కరకగూడెం,ప్రభాతవార్త:*

రాజకీయాలకు అతీతంగా అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని సీపీఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఆదివారం కరకగూడెం మండల రేగళ్ల గ్రామంలో కొమరం మల్లక్క అద్యక్షతన జరిగిన సీపీఎం ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సీపీఎం పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యవర్గ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు ముఖ్య అతిధిగా పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ..గతంలో కేటాయించిన ఇందిరమ్మ ఇళ్ల విషయంలో పూర్తిస్థాయిలో బిల్లుకాక అబ్ధిదారులు అప్పు చేసి ఇళ్లను పూర్తిగా నిర్మించుకున్నారని తక్షణమే పెండింగ్ బిల్లులను చెల్లించాలని అన్నారు. ఆదే విదంగా ప్రభుత్వం ఇప్పుడు ఇవ్వాలనుకుంటున్న ఇందిరమ్మ ఇళ్లకు కాంగ్రెస్‌పార్టీ కమిటీలు ఎందుకని ఎద్దేవ చేశారు. క్షేత్ర స్థాయిలో అధికారులతో సర్వే నిర్వహించి నిరుపేదలకు ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి రావడం కోసం ఆరు గ్యారంటీలను పావుగా వాడుకొని గద్దెనెక్కిన కాంగ్రెస్ వాటిని అమలు చేయడం మరిచిందన్నారు. వ్యవసాయ కూలీలకు ఇస్తామన్న రూ.1200 ఎప్పుడిస్తారో చెప్పాలన్నారు. పెండింగ్‌లో ఉన్న ఇందిరమ్మ బిల్లుల విషయంలో త్వరలో పార్టీ ఆద్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు నిమ్మల వెంకన్న, మండల కార్యదర్శి కొమరం కాంతారావు, మండల కమిటీ సభ్యులు చర్ప సత్యం, బిలపాటి శంకరయ్య కణితి రాము, కొవాసి వెంకటేశ్వర్లు తధితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ కార్యాలయంలో దీపావళి పూజలు

*జనగామ టౌన్, నవంబరు 3 ప్రభాతవార్త :*

జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఆదివారం దీపావళి పూజలను మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ నిర్వహించారు. ఈసందర్భంగా కార్యాలయంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, కార్యాలయ అధికారులు, సిబ్బందితో కలిసి పూజలను నిర్వహించారు. ఈకార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు బొట్ల నర్సింగరావు, నీల మోహన్, నాగబండి రవీందర్, వనపర్తి శ్రీనివాస్, బాష్మియ, బుట్‌రెడ్డి శ్రీలత, నామాల శ్రీనివాస్, బండకుమార్, కొండల్‌రెడ్డి, రైస్‌మిల్లర్లు, పత్తిమిల్లర్లు, ప్రత్యేక శ్రేణికారయదర్శి ఎస్.శ్రీనివాస్, బి.శ్రీనివాస్, పర్యవేక్షకులు, ఖరీదు దారులు, ఆడ్తిదారులు, దడువాయి, హమాలీలు పాల్గొన్నారు.



## ఝాన్సీరెడ్డిని పరామర్శించిన కాంగ్రెస్ ముఖ్యనాయకులు

*రాయపర్తి, నవంబరు 3 ప్రభాతవార్త :*



పాలకుర్తి కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఝాన్సీ రెడ్డి ప్రమాదవశాత్తు కాలికి గాయం కాగా, గత నెలరోజులు నుంచి హైదరాబాద్‌లోని నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈసందర్భంగా ఆదివారం ండలంలోని తిరుమలాయపల్లి కాంగ్రెస్ ముఖ్యనాయకులు ఝాన్సీ రెడ్డిని వారి స్వగృహానికి తరలివెళ్లి పరామర్శించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ ముద్రబోయిన వెంకటేశ్వర్లు, గజవెల్లి శేఖర్, మండల బీసీసెల్ అధ్యక్షులు మచ్చకుమార్‌స్వామి, తిరుమలాయపల్లి గ్రామ అధ్యక్షులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

*అశ్వాపురం, నవంబర్ 03, ప్రభాతవార్త*




అశ్వాపురం మండల పరిధిలోని సీతారాంపురం గ్రామ సమీపంలో మాజీ సర్పంచ్ ఉమాదేవి భర్త చాప ముత్తయ్యకు రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలయ్యాయి. అదే సమయంలో అటుగా వస్తున్న పోలీసు పెట్రోలింగ్ వాహనం సిబ్బంది స్పందించి అతన్ని తమ వాహనంలో ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి వైద్య సేవలందించారు. సమయానికి స్పందించి క్షతగాత్రునికి వైద్య సేవలు అందేలా చూసిన పోలీసులకు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి

నర్సంపేట, నవంబర్ 3, ప్రభాతవార్త

నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి బిట్ల రాజేశ్వరి మనోహర్ దంపతుల పుత్రిక చిన్నారి శ్రేష్ఠ నూతన వస్త్ర అలంకరణ కార్యక్రమం నర్సంపేట పట్టణంలోని సత్యం ఫంక్షన్‌హాల్‌లో జరుగగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చిన్నారని శ్రేష్ఠను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్, నర్సంపేట పటటణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్యగౌడ్, నర్సంపేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు బానోతు



లక్ష్మణ్‌నాయక్, మాజీ వైస్ ఎంపిపి చింతల సాంబరెడ్డి, సీనియర్ నాయకులు గంధం నరేందర్, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తుమ్మలపల్లి సందీప్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పంబి వంశీకృష్ణ, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి చిప్ప నాగ, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి జన్ను మురళి, నర్సంపేట మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బొంత రంజిత్, యూత్ కాంగ్రెస్ నాయకులు మైదం రాకేష్, నర్సంపేట పట్టణ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గద్ద అఖిల్, మచ్చకంటి మనోజ్‌కుమార్, సంగెపు సాయితేజ తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట వార్త

నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

## టిటిడి బోర్డు మెంబర్‌గా జనసేన ఉపాధ్యక్షులు బొంగునూరు మహేందర్‌రెడ్డి

-పలువురునాయకుల శుభాకాంక్షలు

నర్సంపేట, నవంబర్ 3, ప్రభాతవార్త



టిటిడి బోర్డు మెంబర్‌గా నియమకమైన జనసేన ఉపాధ్యక్షులు బొంగునూరి మహేందర్‌రెడ్డికి నర్సంపేట నియోజకవర్గ జనసేన ఇంచార్జి శివకోటియాదవ్ జనసేన నేతలు శుభాకాంక్షలు తెలిపారు. జనసేన అధినేత ఆంధ్రప్రదేశ్, డిప్యూటి సీఎం పవన్ కళ్యాణ్, తెంగాణకు చెందిన మహేందర్‌రెడ్డికి ప్రసిద్ది పుణ్యక్షేత్రం తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డులో మెంబర్‌గా అవకాశం కల్పించడం తెలంగాణకు గర్వకారనమన్నారు. తెలంగాణ ప్రాంతంపై ఉన్న పవన్‌కళ్యాణ్ ప్రేమకు నిదర్శనమన్నారు. ఇటీవల తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మెంబర్‌గా నియమితులైన జనసేన పార్టీ ఉపాధ్యక్షులు బొంగునూరి మహేందర్‌రెడ్డిని నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి మేరుగు శివకోటియాదవ్ తదితర నాయకులతో హైదరాబాద్‌లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నర్సంపేట నియోజకవర్గ జనసేన తరుపున జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ నాయకులు గంగుల రంజిత్, బొబ్బ పృథ్వీరాజ్, రొద్ద శ్రీకాంత్, గాండ్ల అరుణ్, పప్పు రాకేష్, చతరాశి, రాజేష్, తదితరులు పాల్గొని మహేందర్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

## కుల గణన పేరుతో మోసం చేయాలని చూస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

-నర్సంపేట రూరల్ మండల కమిటీ ఆరోపణ

నర్సంపేట, నవంబర్ 3,ప్రభాతవార్త



ప్రభుత్వ పథకాల ఎగవేత కోసం కుల గణన పేరుతో మోసం చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తున్నదని నర్సంపేట రూరల్ మండల కమిటీ ఆరోపణ చేశారు.ఆదివారం నర్సంపేట రూరల్ మండల పార్టీ ముఖ్య నాయకుల సమావేశం రాజాపల్లి గ్రామంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నామాల సత్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల ఎగవేత కోసం కుల గణణ పేరుతో ప్రజలను మోసం చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తుంది అని ఆయన విమర్శించారు.ప్రభుత్వం చేపడుతున్నటువంటి బీసీ కుల గణన సర్వేపై ప్రజల్లో భయాందోళన నెలకున్నాయి అని బీసీలకు రిజర్వేషన్లు పెంచే ఈ సర్వేలో ప్రజల ఆస్తుల వివరాలు సేకరించడం ఎందుకని ప్రశ్నించారు.ప్రజల ఆస్తుల వివరాలు తెలుసుకొని రేషన్ కార్డులను తీసివేసి ప్రభుత్వ పథకాలు ఎగొట్టే ఉద్దేశం కనబడుతుంది అని ఆయన విమర్శించారు.సర్వే ద్వారా ప్రజల యొక్క ఆర్థిక లావాదేవీలు తెలుసుకొని 6 గ్యారంటీల పథకాలను ఎగొట్టే ఉద్దేశం స్పష్టంగా కనబడుతుంది అని అన్నారు.కాబట్టి ప్రభుత్వం ఈ సర్వేపై స్పష్టమైన హామీ ఇచ్చి ప్రజల్లో ఉన్న అపోహాలను భయందోళనలను తొలగించాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఈర్ల నర్సింహారాములు, క్లస్టర్ ఇంచార్జిలు మోతే పద్మనాభ రెడ్డి, కోమాళ్ల గోపాల్ రెడ్డి, మంచిక నర్సయ్య గౌడ్, కట్ల సుదర్శన్ రెడ్డి, మోటూరి రవి, కాడారి కుమారస్వామి, తాళ్లపెల్లి రాంప్రసాద్, భూక్య వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## నవంబర్ 9న అమరవీరుల సంస్మరణ సభను జయప్రదం చేయండి

నల్లబెల్లి, నవంబర్ 3, ప్రభాతవార్త

నవంబర్ 9న మేదపల్లిలో జరుగు అమరవీరుల సంస్మరణ బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఐఎంఎల్ న్యూడెమాక్రసీ నాయకులు ఆదివారం పిలుపునిచ్చారు. భారత విప్లవోద్యమంఓల నాటి వసంత మేఘ గర్జన కాలం నుండి నేటి వరకు ఒక నూతన సమాజ లక్ష్య సాధన కోసం జరిగిన పోరులో వేలాది మంది విప్లవ నాయకులు, కార్యకర్తలు తమ యొక్క అమూల్యామైన ప్రాణాలను ఈ నేలతల్లి విముక్తి కోసం తమ వేడి నెత్తురును ఈ నేల తల్లి ఒడిలో చిందించి అమరులైనారని వారి ఆశయాలను గుర్తు చేసుకోవడానికి ప్రతి సంవత్సరం నవంబర్ 1 నుండి 9 వరకు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను సిపిఐఎంఎల్ న్యూడెమాక్రసీ పార్టీ నిర్వహించనున్నట్లు అందులో భాగంగానే నవంబర్ 9న మేదపల్లి ముద్దుబిడ్డలైన విప్లవ విద్యార్థి సంఘ నాయకులు దుస్సా చేరాలు పార్టీ నాయకులు రాయల రమేష్ అఖిల భారత రైతులకు సంఘం జిల్లా నాయకులు మార్తినేని సంపత్‌రావు, తక్కెలపల్లి బాబురావు, జగినపల్లి వెంకన్న, దేవరాజు వెంకన్న, కొమురయ్య, అజ్మీర పావులుల సంస్మణ సభను విజయవంతం చేయాల్సిందిగా సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ ప్రజలను కోరారు. ఈ సందర్భంగా మేడపల్లిలో అమవీరుల స్థూపాల వద్ద కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పలు సంఘాల నాయకులు పాల్గొన్నారు.



## ట్రాన్స్‌ఫార్మర్‌కు మరమ్మత్తులు చేపట్టిన సిబ్బంది

-వార్త కథనానికి స్పందన

చెన్నారావుపేట, నవంబర్ 3, ప్రభాతవార్త



ప్రమాదకరంగా ఉన్నటువంటి ట్రాన్స్‌ఫార్మర్‌కు విద్యుత్ సిబ్బంది మరమ్మత్తు పనులు చేపట్టారు. మండలంలోని ముగ్దుంపురం గ్రామ తండాలో ప్రమాదకరంగా ట్రాన్స్‌ఫార్మర్ ఉందంటూ వార్త దినపత్రికలో ఆదివారం కథనం వచ్చిన విషయం తెలిసిందే. దీంతో సంబంధిత విద్యుత్ అధికారుల ఆదేశాల మేరకు సిబ్బంది వెంటనే తండాకు చేరుకున్నారు. జూనియర్ లైన్మెన్ మధూకర్, యూఎండి వెంకటేష్‌లు స్థానికుల సహాయంతో నివారణ చర్యలు చేపట్టారు. వంగిన ట్రాన్స్‌ఫార్మర్‌ను వేలాడుతున్న విద్యుత్ లైన్‌ను వారు సరిచేశారు. త్వరలోనే ట్రాన్స్‌ఫార్మర్ చుట్టు రక్షణకంచ ఏర్పాటు చేస్తామని వారు పేర్కొన్నారు. కాగా పత్రికలలో కథనం రావడంతో వెంటనే స్పందించిన సిబ్బంది నివారణ చర్యలు తీసుకోవడం పట్ల తండావాసులు, స్థానికులు సంతోషించారు.

# సిసిఐ ద్వారా పత్తి కొనుగోలు చేపట్టాలి

ఖానాపురం, నవంబర్ 3, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం సిసిఐ ద్వారా పత్తి కొనుగోలు చేపట్టాలని మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకటనర్సయ్య మాజీ ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు ఏఎంసి మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. పత్తి పంటకు మద్దతు ధరతో పాటు క్వింటాకు రూ.475 బోనస్ చెల్లించాలని హామీలను అమలు చేయకుండా రైతులను కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తుందన్నారు. తెలంగాణలో వర్షాల వలన పత్తి పంట పూర్తిగా దెబ్బతిన్నదని జాతీయ విపత్తు కింద ప్రకటించి పత్తి రైతును ఆదుకోవాలని ఈ ఏడాది పత్తి పంట 70 శాతం దిగుబడి తగ్గిందని, ఎకరాకు రెండు నుంచి మూడు క్వింటాలు కూడా దిగుబడి రావడం లేదు. రైతు పెట్టిన పెట్టుబడి కూడా నష్టపోవడం జరిగిందని వెంటనే ప్రభుత్వం పంట నష్టపరిహారం చెల్లించాలని సిసిఐ కొనుగోలు కేంద్రాలు లేకపోవడం వలన ప్రైవేటు వ్యాపారస్తులు, దళారులు రైతులకు మోసం చేస్తూ తక్కువ ధరకు పత్తి కొనుగోలు చేస్తున్నారన్నారు. ఈ ఏడాది వర్షాలు ఎక్కువగా ఉండడం వలన పత్తిలో తేమ శాతం పెరిగిందని



వ్యాపారస్తులు పత్తిని తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారు. దీంతో రైతు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు పండించిన అన్ని పంటలకు బోనస్ చెల్లిస్తానని చెప్పి పత్తి పంటకు బోనస్ ఎగవేయడం జరిగిందన్నారు. అన్ని రకాల వరి ధాన్యానికి బోనస్ ఇస్తానని చెప్పి ఇప్పుడు కేవలం సన్న వడ్లకు మాత్రమే ఇవ్వడం జరుగుతుంది. దొడ్డ వడ్లు పండించిన రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం దగా చేస్తుందని రైతులను రైతు భరోసా ఇవ్వలేదన్నారు. రుణమాఫీని పూర్తిగా చేయలేదు. రైతు పండించిన పంటలకు బోనస్ ఇవ్వలేదు. కౌలు రైతుకు రైతు భరోసా ఇవ్వలేదు. రైతు కూలీలకు సంవత్సరానికి 12000 ఇవ్వలేదన్నారు. భవిష్యత్తులో రైతు ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామన్నారు.రైతులకు అండగా బిఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుందని, బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో పత్తి పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించి ముఖ్యంగా ప్రభుత్వాని తెలియజేసినప్పటికీ ఎలాంటి స్పందన లేదన్నారు. వ్యవసాయ అధికారులు గెలిచిన ప్రజాప్రతినిధులు మొద్దు నిద్రలో ఉన్నారన్నారు. రైతుల ఆవేదనను అర్థం చేసుకోవడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉపేందర్‌రెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షుడు నాగార్జునరెడ్డి, క్లస్టర్ ఇంచార్జిలు ఎస్‌కే మౌలానా, ఎస్‌కే మస్తాన్, జాటోతు బాలునాయక్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి అజార్, గ్రామ పార్టీ అధ్యక్షులు మచ్చిక అశోక్, బందారపు శ్రీనివాస్, జాటోతు రమేష్, లకావత్ ప్రవీణ్, సొసైటి డైరెక్టర్ ఆబోతు అశోక్, సొంటి లక్ష్మణ్, మాజీ సర్పంచ్‌లు భూక్య వెంకన్న, సుమన్, పోతురాజు కట్టయ్య, సోషల్ మీడియా ఇంచార్జి ముద్దంగుల సంపత్, అంగిరేకుల నాగరాజు, అశోక్‌నగర్, యూత్ అధ్యక్షులు నోముల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన సీఎం, డిప్యూటి సీఎం మంత్రులు

**-మంత్రులకు ఘన స్వాగతం**

ప్రభాతవార్త- సుబేదారి:

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కొండా సురేఖ, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, దనసరి అనసూయ సీతక్క తదితరులు మడికొండకు చేరుకోగా హనుమకొండ వరంగల్ జిల్లాల కలెక్టర్లు పి.ప్రావీణ్య, డా.సత్యశాదరా, ఉమ్మడి జిల్లాకు చెందిన పలువురు ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు, జిల్లా ఉన్నతాధికారులు ఆదివారం ఘనంగా స్వాగతం పలికారు. తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి కుమార్తె డా.నిఖితారెడ్డి–డా.అవినాష్‌రెడ్డిల వివాహానికి హాజరయ్యేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిల వివాహానికి



హాజరయ్యేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పలువురు మంత్రులు హైదరాబాద్ నుండి హెలికాప్టర్ ద్వారా మడికొండకు చేరుకున్నారు. మడికొండలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్ద వివాహానికి హాజరయ్యేందుకు వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులకు కలెక్టర్ ప్రావీణ్య, డా.సత్యశాదర పుష్పగుచ్ఛాలను అందించి స్వాగతం పలికారు. మడికొండలోని సత్యసాయి గార్డెన్‌లో నిర్వహించిన డాక్టర్ నిఖితారెడ్డి– డా.అవినాష్‌రెడ్డిల వివాహ వేడుకకు హాజరైన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రులు నూతన వధూవరులకు పుష్పగుచ్ఛాలను ఇచ్చి ఆశీర్వాదాలను అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన వధూవరులను ఆశీర్వదించిన అనంతరం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పలువురు మంత్రులు హెలిక్యాప్టర్‌లో హైదరాబాద్‌కు బయలుదేరారు.

## వరంగల్‌ను రెండవ రాజధానిగా అభివృద్ధి చేయుటకు చర్యలు

**-రాష్ట్ర రెవిన్యూ, హౌసింగ్ సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి**

ప్రభాతవార్త- సుబేదారి:



వరంగల్ మహానగరాన్ని రెండవ రాజదానిగా అభివృద్ధి చేయుటకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర రెవిన్యూ హౌసింగ్ సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఆదివారం మంత్రి పొంగేటేటి శ్రీనివాస్‌రెడ్డి, నగర మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, శాసన సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి, కేటిఆర్ నాగరాజు, వరంగల్ హనుమకొండ జిల్లా కలెక్టర్లు డా.సత్యశాదర, పి.ప్రావీణ్యతో కలిసి వరంగల్ నగరంలోని భద్రకాళిబండ్ సుందరీకరణ పనులను, భద్రకాళి మాడ విధులను పరిశీలించి పనులలో వేగం పెంచి త్వరితగతిన పూర్తి చేయాలి అధికారులను ఆదేశించారు. భద్రకాళి చెరువు బొంది వాగు వరద నివారణకు ప్రభుత్వం 158 కోట్లు మంజూరు చేసిందని, బొంది వాగు నాలా భద్రకాళి నాలా భద్రకాళి క్యాచ్మెంట్ ఏరియాలలో చేపట్టే వరద నివారణకు సంబంధించిన అభివృద్ధి పనుల మ్యాప్‌ను మంత్రి పరిశీలించి వివరాలు అధికారులను అడిగి తెలుసుకొని సమర్ధవంతంగా ఆయా పనులు నిర్వహించుటకు మంత్రి తగు సూచనలు చేశారు. భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ క్రీస్తుపూర్వం 600 ఏళ్ల క్రింద నిర్మించిన భద్రకాళి అమ్మవారి దేవాలయానికి ఒక ప్రత్యేకమైన చరిత్ర ఉందని, ఉమ్మడి కరీంనగర్, ఉమ్మడి ఖమ్మం, ఉమ్మడి నిజాంబాద్, ఉమ్మడి మెదక్ జిల్లాల నుండి భక్తులు వస్తారని, ఈ ఆలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఇరిగేషన్ ఎస్ఈ వెంకటేశ్వర్లు, కూడా పీవో అజిత్‌రెడ్డి, జీడబ్ల్యూఎంసి ఎస్.ఈ. ప్రవీణ్‌చంద్ర, ఈఈలు భీంరావు, సంతోష్‌బాబు, సీతారాం, ఇరిగేషన్ కూడా, జీడబ్ల్యూఎంసీ రెవెన్యూ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నెట్‌బాల్ ఎంపిక పోటీలు ప్రారంభించిన అజీజ్‌ఖాన్

ప్రభాతవార్త- సుబేదారి:



బాలబాలికల నెట్‌బాల్ ఎంపిక పోటీలను ప్రారంభించిన ఉమ్మడి వరంగల్ జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు మహమ్మద్ అజీజ్‌ఖాన్. ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 7 నుండి 10 వరకు ఆదిలాబాద్‌లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారన్నారు. జిల్లా నెట్ బ్యాల్ అసోసియేషన్ అధ్యక్షులు కందుల సృజన్‌కాంత్, రోయింగ్ అసోసియేషన్ అధ్యక్షులు బిన్ని లక్ష్మణ్, నెట్‌బాల్ జిల్లా సెక్రటరి సూర్యరావు, లిల్లీ ఫ్లైరెన్స్, కార్తీక్, అల్తాప్, కోచ్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలను అమలు చేయలేని ఎగవేత సర్కారు

**-తెలంగాణ ప్రజలను మోసం చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి**

**-బిజెపి శాసన సభ పక్షనేత నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి**

ప్రభాతవార్త- సుబేదారి:

తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎగవేసారని బిజెపి శాసనసభ పక్షనేత నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. హనుమకొండ హంటర్ రోడ్డులో బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన కాంగ్రెస్ ప్రభుత్వంపై ద్వజమెత్తారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కొలను సంతోష్‌రెడ్డి, జిల్లా నాయకులు తోపుచర్ల మధుసూదన్‌రావు, కందగట్ల సత్యనారాయణ, నర్మెట్ట శ్రీనివాస్‌రావు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ 11 నెలల పాలనలో తెలంగాణ ప్రజల్లో ఆనందం కరువైందని అన్ని వర్గాలోనూ చీకటే తప్ప వెలుగు మచ్చుకైనా కానరావడం లేదన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయలేక ముఖ్యమంత్రి ఇప్పుడు ఎనుముల రేవంత్‌రెడ్డి కాదు ఎగవేత రేవంత్‌రెడ్డిగా మారారు. సిఎం చెప్పినట్టు ఆనందం, వెలుగులు వచ్చింది రేవంత్‌రెడ్డి కుటుంబానికి కోటరీకి తప్ప సామాన్యులకు కాదన్నారు. బూటకపు హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి రావడమే కాకుండా 11 నెలల పాలన కాలంలో తెలంగాణను భ్రష్టుపట్టించిన తీరును, రాష్ట్రంలో నెలకొన్న వాస్తవ పరిస్థితులను ప్రధాని మోదిజీ దేశ ప్రజలకు తెలియజేయడంతో హస్తం పార్టీకి వణుకు పుట్టింది. హైకమాండ్ ఆదేశాలతో సీఎం రేవంత్‌రెడ్డి ప్రధాని మోదీజీ చేసిన వాఖ్యలు అవస్తావాలు, అపోహలంటూ కౌంటర్ ఇవ్వడం తెలంగాణలో నెలకొన్న వాస్తవ పరిస్థితులను కప్పిపుచ్చే దుర్మార్గపు చర్య అన్నారు. బూటకపు హామీలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఇప్పుడు హామీలను అమలు చేయలేక ఎగవేతలు సర్కారుగా మారిందని ముఖ్యమంత్రి పేరును ఇప్పుడు ఎనుముల రేవంత్‌రెడ్డి అని కాకుండ ఎగవేతల రేవర్‌రెడ్డి అని ప్రజలు పిలుచుకుంటున్నారన్నారు.


## మీ కోసం మేమున్నాం టీం ఆధ్వర్యంలో అన్నదానం

చర్ల, ప్రభాతవార్త :



మీ కోసం మేమున్నాం టీం ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం నిరుపేదలకు నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం 153వ వారంకు చేరుకుంది. ఈ ఆదివారం ముమ్మిడివరం బాలయోగీశ్వరుల జన్మదినం సందర్భంగా రౌతు నర్సింహారావు, సివిల్‌కాంట్రాక్టర్ భద్రాచలం అభిశ్రీ జన్మదినం సందర్భంగా తల్లిదండ్రులు సిద్ధి శేఖర్, రాజేశ్వరిల ఆర్థిక సహాయంతో 400ల మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సందర్భంగా చైర్మన్ లయన్ నీలి ప్రకాష్ మాట్లాడుతూ .. ఈ మహత్కార్యానికి ప్రతీ ఒక్కరూ తమ శుభాకార్యాల సందర్భంగా ముందుకొచ్చి చేయూత ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు, అన్నదాతల కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

# జయశంకర్ వార్త



**జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హార్‌రావు, రేగొండ**

## అమరవీరుల అశయసాధనకు కృషి చేయాలి

గూడూరు, నవంబర్ 3, ప్రభాతవార్త



భూమికోసం, భుక్తి కోసం దేశ విముక్తి కోసం పోరాడి ప్రాణ త్యాగాలు చేసిన అమరుల స్ఫూర్తితో క్రీయాశీలక పోరాటాలు చేయాలని సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ రాష్ట్ర నాయకులు అనురాధ, మండల వెంకన్నలు పిలుపునిచ్చారు. అమరవీరుల సంస్మరణ దినోత్సవాల్లో భాగంగా మండలంలోని మచ్చర్ల గ్రామంలో ఆదివారం రాత్రి ఎన్డీ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కామ్రేడ్ రాసూరి యాకన్న స్మారక బహిరంగ సభలో వారు పాల్గొని మాట్లాడారు. భారత విప్లవోద్యంలో ప్రజల కొరకు పోరాడిన వారు ఎందరో తమ ప్రాణాలను తృణ ప్రాయంగా త్యాగం చేసి పేద వర్గాలకు అండగా నిలిచారన్నారు. వారిని స్మరించుకునే లక్ష్యంతోనే సంస్మరణ సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇంకా ఈ బహిరంగ సభలో జిల్లా కార్యదర్శులు గౌని ఐలన్న, బండారి ఐలన్న, సబ్‌డివిజన్ కమిటీ కార్యదర్శి ఇడంపాక శ్రీశైలం, పిఓడబ్ల్యు జిల్లా నాయకురాలు తిరుపతమ్మ, ఇఫ్టూ, పిడిఎస్‌యు రాష్ట్ర నాయకులు శ్రీధర్, మధు, గజ్జి లింగన్న, కొటెం అచ్చన్న, బూర్క వెంకటయ్య, నందగిరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమాన్ని గాలికి వదిలేసిన కాంగ్రెస్

**-బీఆర్‌ఎస్ పార్టీ అభివృద్ధినే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలి**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

అమలు కానీ 420 వాగ్ధానాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని గాలికి వదిలేసిందని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ఆరోపించారు. మండల పరిధిలోని నడికుడి క్రాస్ రోడ్డు వద్ద ఉన్న బీవీఆర్ ఫంక్షన్‌హాల్‌లో దుమ్ముగూడెం మండలం బీఆర్ఎస్ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశం ఆదివారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా రేగా కాంతారావు పాల్గొని మాట్లాడుతూ ... భవిష్యత్తులో బీఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయమని, బీఆర్ఎస్ పార్టీ అభివృద్ధే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కేసీఆర్ అభివృద్ధి చేసిన తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం విచ్ఛిన్నం చేస్తుందని, తెలంగాణ నుంచి కేసీఆర్ పేరును ఎవ్వరూ విడదీయలేరని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు మానే రామకృష్ణ, సాగి శ్రీనివాసరాజు, రేసు లక్ష్మి, కణితి రాముడు, ఎం.డీ.జానిపాషా, బొల్లి వెంకట్‌రావు, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# వైద్యశాఖలో ఉద్యోగాలను భర్తీ చేయాలి

**-రాష్ట్ర ప్రజాఆరోగ్యశాఖ డైరెక్టర్‌ను కలిసిన డిఎంపిహెచ్‌ఎ**

మహబూబాబాద్,నవంబర్3,(ప్రభాతవార్త): రాష్ట్ర వైద్యశాఖలో ఆరోగ్య కార్యకర్తల పోస్టులను భర్తీ చేయాలని తెలంగాణ రాష్ట్ర నిరుద్యోగుల మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్ అసోసియేషన్ అధ్యక్షులు అల్లె రాములు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోగ అనిల్‌లు ప్రభుత్వాన్ని కోరారు. ఇటీవల రాష్ట్ర ప్రజా ఆరోగ్యశాఖ డైరెక్టర్‌ను కలిసి సంబంధిత వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో ఉన్న సిహెచ్‌సి, పిహెచ్‌సి, గ్రామీణ ఆరోగ్య ఉపకేంద్రాలు, మున్సిపాలిటీలోని మల్టిపర్పస్ హెల్త్ అసిస్టెంట్ శానిటరి ఇన్‌స్పెక్టర్ ఉద్యోగాలను వెంటనే భర్తీచేయాలని వారు కోరారు. రాష్ట్రవ్యాప్తంగా డిఎంపిహెచ్‌ఎ(ఎం) కోర్సు పూర్తి చేసిన వారు దాదాపు 20వేల మంది ఉన్నట్లు తెలిపారు. 2002నుండి నేటి వరకు రాష్ట్రంలో పురష ఆరోగ్య కార్యకర్తల ఉద్యోగాలను భర్తీ చేయలేదని ఈ కోర్సు పూర్తి చేసిన నిరుద్యోగుల వయసు కూడా ఉద్యోగ అర్హతను కోల్పోతున్నారన్నారు. కేవలం మహిళా ఆరోగ్య కార్యకర్తలను మాత్రమే భర్తీ చేస్తున్నారన్నారు.



ప్రభుత్వ జీవో మేరకు ప్రతి ఆరోగ్యఉపకేంద్రంలో ఒక పురుష, ఒక మహిళ ఆరోగ్య కార్యకర్త ఉండాలనే నిబంధనలు ఉన్నప్పటికీ గత ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేశాయన్నారు. కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల్లో ఇచ్చిన హామి మేరకు అదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి విడుదల చేసిన జాబ్ క్యాలెండర్‌లో ఇచ్చిన మేరకు 8వేల పురుష ఆరోగ్య కార్యకర్తలు, 2వేల శానిటరి ఇన్‌స్పెక్టర్ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని వారు కోరారు.

-ప్రభుత్వాలు మారినా మా తలరాతలు మారలేదు: డియంపిహెచ్‌ఎ(ఎం) రాష్ట్ర అధ్యక్షుడు:అల్లె రాములు





రాష్ట్ర ప్రధాన కార్యదర్శి: బోగ అనిల్

గతంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పాడ్డాక ఉద్యోగాలు వస్తాయని ఎంతో ఆశతో ఎదురుచూశామని తమ ఆశలు అడియాశలయ్యాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం మాకు ఉద్యోగాలు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామిలను తుంగలో తొక్కారాన్నరు. గత 10సంవత్సరాలుగా బిఆర్‌ఎస్ ప్రభుత్వం కాలయాపన చేసి తమను పూర్తిగా విస్మరించారన్నారు. నూతన కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే నిరుద్యోగం లేకుండా చేస్తామని చెప్పారని ఇంతవరకు మమ్ములను పట్టించుకున్న నాదుడే లేడని వారు వాపోయారు. ఉద్యోగాల అర్హతకు మా వయస్సు మించి పోతుందని దీంతో మా జీవితాలు రోడ్డున పడే పరిస్థితి నెలకొందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అన్ని జిల్లాల్లో ఖాళీగా ఉన్న ఆరోగ్య కార్యకర్తల(పురుష), శానిటరి ఇన్‌స్పెక్టర్ ఉద్యోగాలను భర్తీచేసి తమను ఆదుకోవాలని వారు కోరుతున్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల, బయ్యారం

## కులగణన కోసం ఒక్కపూట బడుల నిర్ణయం వెనక్కితీసుకోవాలి

మహబూబాబాద్ రూరల్,నవంబర్3,(ప్రభాతవార్త):



రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన కులగణన కార్యక్రమం కోసం ప్రభుత్వ పాఠశాలల్లో ఒక్కపూట తరగతులు నిర్వహించాలనే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని టిపిటిఎఫ్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు చుంచు శ్రీశైలం కోరారు. ఆదివారం సంఘం జిల్లా కార్యలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల మెనిఫెస్టోలో విద్యారంగానికి, టీచర్లకు ఇచ్చిన హామిలను అమలుచేయకుండా ప్రభుత్వం ఉపాధ్యాయులను మోసం చేస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తామని చెప్పి వాటి ఉనికి లేకుండా సమీకృత గురుకులాలను ఏర్పాటు చేస్తున్నారని, కులమతాలకు అతీతంగా అందరు పిల్లలు ఒకే పాఠశాలలో చదువుకునేలా కాకుండా ఒకే ఆవరణలో వేరువేరు భవనాల్లో చదువుకునేలా నిర్మించదలిచారని ఆరోపించారు. పిల్లల మనసులను సమీకృతం చేయాల్సిన బాధ్యత వదిలేసి కాంక్రీటు భవనాలను సమీకృతం చేయడం ఎంటని ప్రశ్నించారు. టీచర్లకు వంతులవారిగా సర్వే విధులు కేటాయించి విద్యార్థులకు నష్టం జరుగకుండా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఐలయ్య, బొల్లం శ్రీనివాస్, సైదులేపాషా, రమేష్, సువర్ణ, సాంబయ్య, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కులగణనలో ప్రజలను చైతన్యపరుచాలి

**-టిపిసిసి ఎస్టిసెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ వెంకట్‌నాయక్**

మహబూబాబాద్,నవంబర్3,(ప్రభాతవార్త): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణలో భాగంగా ప్రజలను చైతన్యపరుచాలని వివిధ గిరిజన సంఘాల ప్రతినిధులను టిపిసిసి ఎస్టిసెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్‌నాయక్ కోరారు. మహబూబాబాద్ ఎమ్మెల్యే, ఎంపి, ప్రభుత్వ విప్, తెలంగాణ గిరిజన కార్పోరేషన్ చైర్మన్ తేజావత్ బెల్లయ్యనాయక్ ఆదేశాల మేరకు ఆదివారం ఆయన మాట్లాడుతూ ఏఐసిసి జాతీయ నాయకులు రాహుల్‌గాంధీ సంగారెడ్డి డిక్లరేషన్‌లో భాగంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే సమగ్ర కుల గణన చేపడుతామన్న హామి మేరకు తెలంగాణలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని వర్గాలకు సమన్యాయం జరిగేలా ఈ నెల 6నుండి 30వరకు కులగణన చేపట్టడం జరిగిందన్నారు. అందులో భాగంగా గిరిజన లంబాడిలు, కోయలు, చెంచులు, ఎరుకల, యానాది, ఇతర గిరిజన తెగలు విదిగా ఈ కులగణనలో పాల్గొని వచ్చినటువంటి అధికారులకు తమ సమాచారాన్ని, తమ కుటుంబ ఆర్థిక స్థితిగతులను తెలియజేయాలని అన్నారు. నిరక్షరాస్యులైన గిరిజన తెగలను వివిధ గిరిజన సంఘాలు చైతన్యపరుచాలని తెలిపారు.



## ప్రజాపోరాటాలకు ఆకర్షితులై పార్టీలో చేరికలు

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,నవంబర్3,(ప్రభాతవార్త):




మున్సిపాలిటి పరిధిలోని కనకయ్యనగర్ కాలనీకి చెందిన పది కుటుంబాలు ఆదివారం సిపిఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసి(చంద్రన్నవర్గం) పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.కె మదార్, జిల్లా నాయకులు ఎస్.కె బాబన్నలు వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించి మాట్లాడారు. మా పార్టీ చేస్తున్న ప్రజా పోరాటాలు, ప్రజల సమస్యలపై చేస్తున్న ఆందోళన కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు తెలిపారు. నవంబర్ 1 నుండి 9వరకు గ్రామగ్రామాన జరిగే అమరవీరుల సంస్మరణ సభలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. అదేవిధంగా ఈనెల 10న హైద్రాబాద్‌లో జరిగే చంద్రపుల్లారెడ్డి వర్ధంతి సభలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు దేవేందర్, ఐలయ్య, పావన్న, సరిత, రాజిత, ఉమ తదితరులు పాల్గొన్నారు.

## రఘుపతి కుటుంబానికి ఎలక్ట్రిషియన్ సంఘం చేయూత

బయ్యారం,నవంబర్3,(ప్రభాతవార్త): మండలంలోని కొత్తపేట గ్రామానికి చెందిన చిలకబత్తిని రఘుపతి ఇటీవల మరణించగా ఆదివారం కొత్తపేట, గంధంపల్లి గ్రామ ఎలక్ట్రిషియన్ సంఘం సభ్యులు రఘుపతి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ మేరకు వారి కుటుంబానికి రూ.20వేల ఆర్థిక సాయం అందజేశారు. రాంబాబు, సుధాకర్, వెంకటేశ్వర్లు, రఘుపతి, జగన్, సతీష్, రమేష్, ప్రసాద్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## గిరిజన సమ్మేళనాన్ని జయప్రదం చేయాలి

కురవి,నవంబర్3,(ప్రభాతవార్త):



తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 5న ఖమ్మంలో జరిగే రాష్ట్రస్థాయి గిరిజన సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మాలోతు కిషన్‌నాయక్ పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని పలు గ్రామాల్లో సమావేశాలు నిర్వహించి మాట్లాడారు. భవిష్యత్తులో ధర్మనాయక్ స్ఫూర్తితో నిరంతరం పోరాటాలు చేస్తామని అన్నారు. ఈ సమావేశాల్లో దేవానాయక్, తిరుపతి, శ్రీరామ్, రమేష్, సీతారాం, రాజు, అచ్చమ్మ, కవిత తదితరులు పాల్గొన్నారు.

## నదీ స్నానాలు చేసే భక్తులు జాగ్రత్తలు పాటించాలి

**సబ్‌ఇన్స్‌పెక్టర్ రాజ్ కుమార్**

పినపాక, నవంబర్ 03, (ప్రభాతవార్త) కార్తీక మాస పూజలు నిర్వహించుకునే భక్తులు నదీ స్నానాలు ఆచరించే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఏడూళ్ల బయ్యారం సబ్ ఇన్స్‌పెక్టర్ రాజ్‌కుమార్ సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్తీక మాసంలో శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించుకునే భక్తులు, మాలధారణ స్వాములు మండల పరిధిలోని టి.కొత్తగూడెం, భూపతిరావుపేట, చింతల బయ్యారం, ఇ.బయ్యారం, రాయిగూడెం గ్రామాలకు ఆనుకొని ఉన్న గోదావరి వద్ద స్నానాలు ఆచరించే క్రమంలో లోతైన ప్రదేశాలకు వెళ్లకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అదేవిధంగా ఆయా గ్రామ పంచాయతీల స్థానిక అధికారులు, ఆలయ కమిటీ నిర్వాహకులు, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని, భక్తులు లోతైన ప్రదేశాలకు వెళ్లకుండా హెచ్చరిక బోర్డులు, గుర్తులు పెట్టాలని సూచించారు.

## మెస్‌ఛార్జీల పెంపుపై హర్షం

అశ్వాపురం, నవంబర్ 03, (ప్రభాతవార్త)



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బిసి, ఎస్సీ, ఎస్టీ గురుకులాలకు మెస్, కాస్మోటిక్స్ ఛార్జీల పెంచింది. ఈ మేరకు మిట్టగూడెం గిరిజన డిగ్రీ కళాశాల విద్యార్థులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బిసి వెల్ఫేర్ మంత్రి పొన్నం ప్రభాకర్‌కి కృతజ్ఞతలు తెలిపారు. పెరిగిన మెస్, కాస్మోటిక్స్ ఛార్జీలు వెంటనే అమలు కావడంతో విద్యార్థులు హర్షాతిరేకాల మధ్య ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు కళాశాల ప్రిన్సిపాల్ స్వప్న, అధ్యాపకులు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం అందించే వసతి సౌకర్యాలు సద్వినియోగం చేసుకుని ఉన్నత విద్యలు అభ్యసించాలని, విద్యాసంస్థలకు, తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తీసుకు రావాలన్నారు.

# బీసీ కులగణనను వ్యతిరేకించడం సిగ్గు చేటు

**-మండల కాంగ్రెస్ పార్టీ**

**అధ్యక్షులు బక్కి అశోక్**

*నెక్కొండ, నవంబర్ 3, ప్రభాతవార్త*



రాష్ట్రంలో చేపడుతున్న బీసీ కులగణను వ్యతిరేకించడం సిగ్గుమాలిన చర్య అని నెక్కొండ ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్ నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో కోటా పెంచేందుకు బీసీ కులగణణ చేపడుతుంటే హర్షించేది బోయి విమర్శించడం సిగ్గుమాలిన చర్య అని దుయ్యబట్టారు. బీసీలకు రిజర్వేషన్‌లను పెంచడానికి బిఆర్ఎస్ పార్టీ అనుకూలమా వ్యతిరేకమా చెప్పాలని డిమాండ్ చేశారు. మిగులు బడ్జెట్‌తో తెలంగాణ రాష్ట్ర మిస్తే అప్పుల కుప్పగా చేసిన బిఆర్ఎస్ పార్టీ నేడు ఆ అప్పు మిత్తి కట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం ఇబ్బంది పడుతుందన్నారు. రాష్ట్రం రాకముందు చెప్పులు లేని బిఆర్ఎస్ నాయకులు కోట్లకు ఎలా పరిగెత్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. అక్రమంగా సంపాదించక పోతే భయం ఎందుకని డిమాండ్ రాష్ట్రం అప్పుల్లో ఉన్న ఆరు గ్యారంటీలను అమలు చేస్తున్న విమర్శించడం సిగ్గుచేటు అన్నారు. గత ప్రభుత్వంలో లక్ష రూపాయలు రుణమాఫీ చేస్తే రైతులు తీసుకున్న అప్పులకు మిత్తికి సరిపోలేదన్నారు. అలాంటిది ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తే విమర్శించడం సిగ్గుచేటన్నారు. గత ప్రభుత్వంలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వని బిఆర్ఎస్ నాయకులు ఇప్పుడు మాట్లాడడం హాస్యస్పదమన్నారు. గత పది సంవత్సరాలలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ కూడా ఇవ్వని నాయకులు ఈ రోజు మాట్లాడటం సరికాదన్నారు. నెక్కొండకు సివిల్ హాస్పిటల్‌ను తీసుకురావాలని మాట్లాడే బిఆర్ఎస్ నాయకులు అధికారం ఉన్నప్పుడు గుడ్డి గుర్రానికి పండ్లు తోమరా అని విమర్శించారు. నెక్కొండను ఎలా అభివృద్ధి చేయాలో మా నాయకుడు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని తెలుసని మీరు నెక్కొండకు ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. నెక్కొండను మాజీ మంత్రి హరీష్‌రావు దత్తత తీసుకొని ఏం చేశారో చెప్పాలని ఆ దత్త పుత్రుని డిమాండ్ చేస్తున్నామన్నారు. మొన్నటి అసెంబ్లీ దొంగ హామీలు ఇచ్చిన ప్రజలు నమ్మలేదని ప్రజలు గుణపాఠం చెప్పినా ఇంకా బుద్ధి రాలేదని విమర్శించారు. ఇప్పటికైనా బుద్ధి మార్చుకోక పోతే స్థానిక సంస్థల్లో తగిన గుణపాఠం చెప్తారన్నారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్‌రెడ్డి, ఓబీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రగు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సింగం ప్రశాంత్, మండల కాంగ్రెస్ నాయకులు కెవి.సుబ్బారెడ్డి, మార్కెట్ డైరెక్టర్ రావుల మైపాల్‌రెడ్డి, జమ్ముల సోమయ్య, బొమ్మరబోయిన రమేష్, వార్డు మెంబర్ పొలిశెట్టి భానుప్రకాష్, కాంగ్రెస్ నాయకులు జంగిలి రాములు మువ్వ వెంకటేశ్వర్‌రెడ్డి, బత్తుల సుబ్బారెడ్డి, మల్లారెడ్డి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## రాష్ట్రస్థాయి కళాఉత్సవ్‌లో పవన్

*నెల్లికుదురు,నవంబర్ 3, ప్రభాతవార్త*




ఇటీవల రాష్ట్రస్థాయిలో నిర్వహించిన కళా ఉత్సవ్ కార్యక్రమంలో మండలంలోని మునిగలవీడు గ్రామానికి చెందిన ఇసంపెల్లి పవన్ పాల్గొని డప్పువాయిద్యంలో రాణించిగా,కళా ఉత్సవ్ కార్యక్రమంలో పవన్ డప్పు కళను గుర్తించి సర్టిఫికేట్ ప్రధానం చేశారు.మునిగలవీడు గ్రామానికి చెందిన పాఠశాలలో అద్భుత కళాప్రదర్శన చేసి తద్వార జిల్లా స్థాయిలో అనంతరం ఇటీవల రాష్ట్రస్థాయి కళాఉత్సవ్ కార్యక్రమంలో పాల్గొని సర్టిఫికేట్ అందుకున్న పవన్‌ను పలువురు అభినందిస్తున్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శ

*దంతాలపల్లి,నవంబర్ 3, ప్రభాతవార్త*



మండలంలోని బీరిశెట్టి గూడెం గ్రామంలో ఇటీవల మృతి చెందిన మొగులగాని సోమయ్య, ధరావత్ రాజు కుటుంబాలను ఆదివారం ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రు నాయక్ పరామరించి, ఆర్ధిక సహాయం అందచేసి కుటుంబాలను తామున్నామనే భరోసాను కల్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ హైకోర్టు అడ్వకేట్ జెట్టి అజాద్ చంద్రశేఖర్,దాట్ల మాజీ సర్పంచ్ కొమ్మినేని రవీందర్,గ్రామపార్టీ అద్యక్షులు పడిదం లింగమూర్తి,మాజీ సర్పంచ్ సూరబోయిన వెంకన్న, మైనార్టీ సెల్ అద్యక్షులు ఎస్కె జానిపాషా,పార్టీ సీనియర్ నాయకులు గురుపాల్‌రెడ్డి,సాదు లింగారెడ్డి,యూత్ నాయకులు హరికృష్ణ,మాజీ ఎంపిటీసి నెమ్మది యాకయ్య,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో బియ్యం పంపిణి

*చెన్నారావుపేట, నవంబర్ 3, ప్రభాతవార్త*



మండలం లోని ఎల్లయ్యగూడెం గ్రామంలో కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి బియ్యం పంపిణి చేశారు. గ్రామానికి చెందిన పానుగంటి సారయ్య ఇటీవల మృతిచెందిన విషయం తెలిసిందే. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు గ్రామ కాంగ్రెస్ పార్టీ కమిటీ ఆధ్వర్యంలో వారి కుటుంబానికి ఒక క్వింటా బియ్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ సభ్యులు సీనియర్ నాయకులు జినుకుల కనుకమల్లు, బోయిన వెంకటేశ్వర్లు, చిన్న లక్ష్మణ్, చిప్ప ఈశ్వర్, బాషబోయిన బిక్షపతి, మంచోజు వెంకటేశ్వర్లు, బత్తిని వీరసన్న, ఎదురబోయిన భద్రయ్య, అబ్బనాపురం నర్సింగచారి, బాషబోయిన రమేష్, కర్రె కుమార్, మంచాల శ్రీనివాస్, రూపిక శ్రావణ్‌కుమార్, పోతురాజు నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ఆరబెట్టిన ధాన్యాన్ని సెంటర్‌కు తీసుకురావాలి

*ప్రభాతవార్త ఎల్కతుర్తి:*



మండల కేంద్రములో డిఆర్డిఓ నాగ పద్మ రైతులతో ముఖాముఖి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆరబెట్టిన ధాన్యాన్ని సెంటర్‌కు తీసుకురావాలని సూచించి, ధాన్యం తేమశాతం చూడాలన్నారు. జిల్లాలో మొట్టమొదటిసారిగా కాలిపర్స్ కొలమానం ద్వారా సన్న రకం ధాన్యాన్ని గ్రేడింగ్ విధానాన్ని ప్రారంభించడం జరిగిందని ఈ సందర్భంగా అన్నారు. అదేవిధంగా సెంటర్‌లో అన్ని రకాల సదుపాయాలు కలిగి ఉండాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిపిఎం ప్రకాష్, ఏపీఎం రవీందర్, ఏఈఓ పున్నంచందర్, సీసీ రవీందర్, కమిటీ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏఐటియుసి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

*చెన్నారావుపేట, నవంబర్ 3, ప్రభాతవార్త*




ఏఐటియుసి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మండల కేంద్రం చెన్నారావుపేటలో ఘనంగా నిర్వహించారు. 105వ ఆవిర్భావ వేడుకలను పురస్కరించుకొని ఆ సంఘం మండల నాయకులు సాంబయ్య ఆధ్వర్యంలో జెండావిష్కరణ చేపట్టారు. ఇందులో ఆ సంఘం జిల్లా కార్యదర్శి గుంపెల్లి మునీశ్వర్, ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఏఐటియుసి ఎల్లప్పుడు కార్మికుల పక్షాన ఉంటుందన్నారు. కేంద్రం అంవలంభిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను తాము ఎండగడుతామన్నారు. కార్మికులంతా ఎల్లప్పుడు ఐక్యతను చాటుకోవాలన్నారు. అలాగే అర్హులైన ప్రతి కార్మికుడికి ప్రభుత్వ పథకాలు వర్తింప చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు ఏ.రాజు, కుమారస్వామి, సిఎస్ పాణి, మల్లయ్య, నర్సయ్య, వీరస్వామి, విజేందర్, మహేందర్, రఘు, రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

*దుగ్గొండి, నవంబర్ 3, ప్రభాతవార్త*

మండలంలోని నాచినపల్లి గ్రామంలోని జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో 1993- 1994వ సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న విద్యార్థులు 30 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా వారు గత స్మృతులను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో కాసిడి రాజిరెడ్డి, మండల ప్రభాకర్, మహేందర్, ప్రజాత, బాలునాయక్, నెల్లుట్ల భాస్కర్, గొట్టిముక్కల రమేష్, పీరాల రవి, గణేష్, సుజాత, సునీత, రమ, అమ్మ, రవి, వెంకటేశ్వర్లు, ఐలయ్య, సాంబయ్య, రాజు, నర్సింహరాములు తదితరులు పాల్గొన్నారు.



## కాసుల కోసం కానిస్టేబుళ్ల కయ్యం ?

**-లంచం సొమ్ము కోసం ఠాణాలోనే బాహాబహి**

**-వాటాలు కుదరక డిష్యుం డిష్యుం**

**-ఖాకీల నడుమ చిచ్చు పెట్టిన వెయ్యి రూపాయలు**

*నిఘావిభాగం, నవంబర్ 3, ప్రభాతవార్త*




వరంగల్ కమీషనరేట్ పరిధిలోని నెక్కొండ పోలీస్టేషన్‌లో ఓ ఫిర్యాదు దారుడి నుంచి లంచంగా తీసుకున్న వెయ్యి రూపాయలు ఇద్దరి కానిస్టేబుళ్ల నడుమ ముష్టి యుద్ధానికి దారితీసింది. పంపకాలలో తేడా రావడంతో ఠాణాలోనే ఒకరిపై ఒకరు చేయిచేసుకున్న సంఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. వివరాల్లోకి వెళితే కుటుంబ కలహాలతో నెక్కొండ పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదు చేయడానికి వచ్చిన ఓ వ్యక్తి నుండి హెడ్ కానిస్టేబుల్ లంచంగా రూ.వెయ్యి తీసుకున్నట్లు సమాచారం. ఈ వెయ్యిలో తనకు కూడా వాటా కావాలని కోరడంతో ఆ ఇద్దరు హెడ్ కానిస్టేబుళ్ల మధ్య వాగ్వివాదం జరిగి అది కాస్తా కొట్లాటకు దారితీసినట్లు తెలుస్తోంది. కానిస్టేబుళ్ల నడుమ జరిగిన ఈ ముష్టి యుద్ధం పోలీసుస్టేషన్‌లోని సీసీ కెమెరాలో రికార్డు అయినట్లు తెలుస్తోంది. సదరు కానిస్టేబుళ్ల కయ్యం ఇప్పటికే పోలీసు ఉన్నతాధికారుల దృష్టికి కూడా వెళ్లడంతో ఈ ఘటనను తీవ్రంగా పరిగణించి విచారణకు సైతం ఆదేషిస్తున్నట్లు సమాచారం.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

*కరకగూడెం,ప్రభాతవార్త:*



మండలంలోని వెంకటాపురం, పద్మాపురం గ్రామాల్లో జిల్లా సహకార మార్కెటింగ్ శాఖ ఆద్వర్యంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ఆదివారం ప్రారంబించారు.ఈ సందర్భంగా వారు మాట్లడుతూ.. దళారులకు రైతులు ధాన్యం విక్రయించ వద్దని జిల్లా సహకార మార్కెటింగ్ శాఖ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు..ఏ గ్రేడ్ సన్నరకానికి క్వింటాకు రూ.2,320.కామన్ గ్రేడ్ (దొడ్డు)కు రూ.2,300తో పాటు సన్నరకం ధాన్యానికి క్వింటాకు రూ.500 బోనస్ పొందాలని సూచించారు.

# వర్గీకరణకు మద్దతిచ్చే నాయకులను తరిమికొట్టాలి

## పాదయాత్రలో మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు

గూడూరు, నవంబర్ 3, ప్రభాతవార్త

ఎస్సీ వర్గీకరణకు మద్దతుగా నిలిచే రాజకీయ నాయకులను రాళ్లతో తరిమి కొట్టేందుకు మాలలంతా సిద్ధం కావాలని మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ అన్నారు. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా గత నెల 25న పిల్లి సుధాకర్ భద్రాచలం నుండి చేపట్టిన మహాపాదయాత్ర ఆదివారం సాయంత్రం గూడూరుకు చేరుకుంది. మాలమహానాడు మండలశాఖ ఆధ్వర్యంలో పాదయాత్రగా వస్తున్న సుధాకర్‌కు తహసిల్ కార్యాలయం వద్ద ఘన స్వాగతం పలికారు. అక్కడి నుండి ప్రధాన రహదారిపై ర్యాలీ నిర్వహించిన అనంతరం బస్టాండ్ ప్రాంగణంలో ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి సుధాకర్ పూలమాల వేసి నివాళులర్పించారు. బస్టాండ్ కూడలిలో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణ ప్రయత్నాలను విరమించుకోవాలని డిమాండ్ చేసారు. వర్గీకరణ పేరుతో దళితుల మధ్య చిచ్చు పెట్టి తమ పబ్బం గడుపుకునే కుట్రతో పాలక ప్రభుత్వాలు ప్రయత్నిస్తున్నాయన్నారు. ఇందులో భాగంగానే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మందకృష్ణమాదిగను పావుగా వాడుకుంటున్నదని ఆరోపించారు. మాలలకు అన్యాయం చేసేందుకు ప్రయత్నిస్తే సహించేది లేదన్నారు. అన్ని రాజకీయపార్టీలు, సంఘాలు, సంస్థలు మాలలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తూ మాలల గురించి అసత్య ప్రచారాలకు పాల్పడుతున్నారన్నారు. మాలలకు ఏ రంగాల్లో ప్రాధాన్యతినిచ్చారో లెక్కలు తీయండంటూ నిలదీసారు. మాలల మంచి తనాన్ని చేతగాని తనంగా తీసుకుంటే దానికి ఫలితం అనుభవించక తప్పదన్నారు. అన్నదమ్ములుగా కలిసిమెలిసి ఉంటున్న మాల మాదిగల మధ్య వైషమ్యాలు సృష్టించి, విద్వేశాలు రెచ్చగొట్టి మాలలను చులకన భావంతో చూసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. చరిత్రలో మాలలకు ప్రత్యేక స్థానముందన్నారు. మాల మాదిగల మధ్య సున్నితమైన వర్గీకరణ అంశాన్ని రాద్ధాంతం చేయకుండా ఎస్సీలలోని 59 కులాల స్థితిగతులపై పరిశీలన జరిపి వారి అభివృద్ధికి కార్పోరేషన్లు ఏర్పాటు చేసి నిధులు మంజూరు చేసే అవకాశం ఉన్నప్పటికీ దళితుల మధ్య ఉన్న ఐక్యతను



దెబ్బతీయలనే కుట్రతో వ్యవహరిస్తున్నారన్నారు. మాదిగలకు చెందిన ఎమ్మార్పీఎస్‌కు అన్ని రాజకీయ పార్టీల మద్దతు ఉందని, మాలలకు భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేడ్కరే పెద్ద దిక్కుగా ఉన్నారన్నారు. ఆయన స్ఫూర్తితోనే తమ పోరాటం కొనసాగుతుందన్నారు. రాజ్యాంగ వ్యవస్థలను చెప్పుచేతల్లో పెట్టుకొని రాజ్యాంగంలోని సంబంధిత ఆర్టికల్‌కు వ్యతిరేకంగా వర్గీకరణ ప్రక్రియకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. దొడ్డి దారిన వర్గీకరణ ప్రక్రియను ముందుకు తెస్తూ రాజ్యాధికారం కొరకు దళితుల మధ్య విభేధాలకు ఆజ్యం పోస్తున్నారన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మాలల పట్ల కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నదని దీనిని మాలలందరు తిప్పికొట్టాలని సుధాకర్ పిలుపునిచ్చారు. ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ రాష్ట్రంలోని పది జిల్లాల్లో 38 రోజుల పాటు వెయ్యి కిలోమీటర్ల పాదయాత్రను చేపట్టడం జరిగిందని, పాదయాత్ర ముగింపు సందర్భంగా నిర్వహించే బహిరంగ సభకు మాలలు పెద్దెత్తున తరలిరావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు జాతీయ, రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు యశోద భాస్కర్, చీదురు హరీష్, బెజ్జం రమేష్, చీదురు వెంకన్న, సదువాల వీరస్వామి, నాగెల్లి వెంకన్న, యాకస్వామి, బ్యాగరి వెంకటస్వామి, గుమ్మడి సుధాకర్, సింగుడాల వీరస్వామి, రమేష్‌లతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## సనాతన శివాలయంలో అభిషేకాలు

గూడూరు, నవంబర్ 3, ప్రభాతవార్త

శివ కేశవులకు ఎంతో ప్రియమైన కార్తికమాసారంభం తర్వాత స్థానిక సనాతన శివాలయంలో రెండో రోజు ఆదివారం శివయ్యకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ప్రతి సంవత్సరం ఈ ఆలయంలో కార్తీక మాసోత్సవ వేడుకలను నిర్వహించడం గత కొన్ని సంవత్సరాలుగా ఆనవాయితీగా వస్తున్నది. నిత్య పూజలతో పాటు కార్తీక పౌర్ణమి పర్వదినం సందర్భంగా ప్రత్యేక వేడుకలను, దీపోత్సవాలను కన్నుల పండుగగా నిర్వహించడంలో ఈ శివాలయం పెట్టింది పేరుగా చెప్పుకోవచ్చు. ఈ పరంపరను ఈ సంవత్సరం కూడా కొనసాగించే క్రమంలో ఈనెల 2 నుండి పవిత్ర కార్తీకమాస వేడుకలను ప్రారంభించారు. ఈ క్రమంలో రెండవరోజు ఆదివారం కూడా వేకువజామునే ఆలయానికి చేరుకున్న భక్తుల శివనామ స్మరణ మధ్య శివలింగానికి అభిషేకాలు నిర్వహించారు. పంచనాద హారతి సమర్పించారు. అదే రోజు రాత్రి ఆలయ ప్రాంగణంలోని ధ్వజస్థంభంపై ఆకాశ దీపాన్ని భక్తి ప్రపత్తుల మధ్య ఆవిష్కరించారు. ఈ ఆకాశ దీపాన్ని



యమ దీపమని కూడా చెపుతుంటారు. ఆకాశ దీపాన్ని ఆరాధించి ప్రతినిత్యం రాత్రి వేళ ధ్వజస్థంభంపైకి ఎక్కిస్తారు. ఆకాశ మార్గాన సంచరించే పితృదేవతల కొరకు ఈ ఆకాశ దీపాన్ని ఎగురవేస్తారన్న మరో పురాణ కథనం కూడా ఉందని పెద్దలు చెపుతుంటారు. ఆలయ పూజారి వేదమంత్రాల మధ్య రెండోరోజు కార్యక్రమాన్ని భక్తులు పూర్తి చేసారు.

## రాష్ట్రస్థాయి క్రీడలకు గంగారం విద్యార్థులు

గంగారం, నవంబర్ 3, ప్రభాతవార్త

ఐటిడిఎ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లాస్థాయి క్రీడల్లో పాల్గొన్న గంగారం గిరిజన ఆశ్రమోన్నత పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించి రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైనట్లు ఆ పాఠశాల హెచ్ఎం కల్తీ కాంతారావు తెలిపారు. తమ పాఠశాలకు చెందిన జె ఐశ్వర్య, యం లక్ష్మీప్రియ, ఇ శ్రావణి, వి సుమలత, ఇ నిఖిత, డి సంజేశ్వరిలు వివిధ క్రీడల్లో రాష్ట్రస్థాయిలో పోటీపడనున్నట్లు తెలిపారు. ఈమేరకు ఆ పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో డిప్యూటీ వార్డెన్ సువర్ణపాక పాపారావు, పిడి రేగ రమేష్, ఉపాధ్యాయులు ఎస్ యాకలక్ష్మి, వెంకటలక్ష్మి, రమేస్, ప్రేమ్‌సాగర్ పాల్గొన్నారు.



## ఎంబిబిఎస్ విద్యార్థినికి అభినందన

కేసముద్రం, నవంబర్ 3, ప్రభాతవార్త

ఎంబిబిఎస్‌లో సీటు సాధించిన మండలంలోని కాట్రపల్లి గ్రామానికి చెందిన బోడ వీరస్వామి, అరుణల కూతురు అమూల్యను గ్రామానికి చెందిన పలువురు అభినందించారు. నీట్‌లో ర్యాంక్ సంపాదించి ఎంబిబిఎస్‌లో సీటు సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బోడ లాక్య కుటుంబ సభ్యులు, స్నేహితుల ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అమూల్యకు ఆత్మీయ సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. కష్టపడి చదివి నీట్‌లో విజయం పొంది మహబూబ్‌నగర్‌లోని జిఎంసి మెడికల్ కాలేజీలో సీటు సాధించిన అమూల్యను స్ఫూర్తిగా తీసుకొని మిగతా విద్యార్థులు కూడా ఆ దిశగా కష్టపడాలని అభిలషించారు. ఈ కార్యక్రమంలో వీరభద్రం, శ్రీను, వెంకన్న, నరేష్, ప్రశాంత్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.






## క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి
## అదనపు జిల్లా జడ్జి మారగాని శ్రీనివాస్

కేసముద్రం, నవంబర్ 3, ప్రభాతవార్త



క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని సత్తుపల్లి అదనపు జిల్లా జడ్జి మారగాని శ్రీనివాస్ అన్నారు. స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కేసముద్రం మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్, సెయింట్ జాన్స్ హైస్కూల్ ప్రాంగణాల్లో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్, పుషా పోటీలను ఆదివారం ఆయన లాంఛనప్రాయంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ క్రీడలు శారీరక వికాసంతో పాటు మానసికోల్లాసానికి దోహదపడతాయని అన్నారు. విద్యారథ్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా ముందుండాలన్నారు. క్రీడాకారులుగా మంచి గుర్తింపు పొందిన ఎంతో మంది ఆ అర్హతలతో అనేక ప్రభుత్వ ఉద్యోగాల్లో స్థిరపడ్డారన్నారు. ఈ సందర్భంగా ఆయన క్రీడాకారులను పరిచయం చేసుకొని ప్రోత్సహించారు. కార్యక్రమంలో హెచ్ఎం బందెల రాజు, బండారు నరేందర్, రావుల మురళి, కొమ్ము రాజేందర్, కొప్పుల శంకర్, చెడుపల్లి ఐలయ్య, నాగనబోయిన వెంకటేశ్వర్లు, ముదిగిరి సదయ్య, సింగారపు ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## వనసమారాధన-సామూహిక వ్రతాల నిర్వహణ

### పాల్గొన్న మానుకోట ఎమ్మెల్యే మురళీనాయక్

కేసముద్రం, నవంబర్ 3, ప్రభాతవార్త

పవిత్ర కార్తీకమాస కార్యక్రమాల్లో భాగంగా మానుకోటకు చెందిన శ్రీ మహాలక్ష్మి గణపతి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో మండలంలోని బిచ్యాతండా శివారు ఉసిరి తోటలో ఆదివారం వనసమారాధన, సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు నిర్వహించారు. ఈ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ కార్యక్రమాల నిర్వహణలో భాగస్వాములయ్యారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ సాంప్రదాయంలో ఉసిరి చెట్టుకు ప్రత్యేక ప్రాధాన్యత ఉందన్నారు. పవిత్రతను, ఆయురారోగ్యాన్ని ప్రసాదించే చెట్టుగా భావిస్తారన్నారు. ప్రత్యేకించి పవిత్ర కార్తీక మాసంలో ఉసిరి చెట్టుకు పూజలు నిర్వహించడం, సమాహిక ప్రదక్షిణలు, వ్రతాలు నిర్వహించడం సాంప్రదాయంగా వస్తున్నదన్నారు. సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ప్రత్యేక వేడుకల్లో 108 జంటలు పాల్గొని కార్తీక పూజలు, వ్రతాలు నిర్వహించారు. ఈ వేడుకల్లో డిసిసి అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్‌రెడ్డి, మహాలక్ష్మి గణపతి సేవా ట్రస్టు ప్రతినిధులు పాల్గొన్నారు.



# రైతులు పండించిన ప్రతి వడ్ల గింజను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

## -రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క

ములుగు జిల్లా ప్రభాతవార్త :

రైతులు పండించిన ప్రతి వడ్ల గింజను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. ఆదివారం ములుగు జిల్లా కేంద్రంలోని పాల్ సబ్‌పల్లి రోడ్డులో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం 1000 ఎంటి గోదాంను మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పొరిక బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ దివాకర. టిఎస్, పిఎస్సిఎస్ చైర్మన్ సత్తిరెడ్డి, గ్రంథాలయ చైర్మన్ రవిచందర్‌లతో కలిసి మంత్రి సీతక్క ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి వడ్ల గింజలను ప్రభుత్వం కొనుగోలు చేయడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని తెలిపారు. ములుగు ప్రాంతంలో చాలా మంది రైతులు ఎక్కువ ధాన్యాన్ని పండించడం జరుగుతుందని, పండించిన పంటను దృష్టిలో ఉంచుకొని ములుగు ప్రాంతంలో ఎక్కువ సంఖ్యలో గోదాంలు ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. రైస్ మిల్లర్లు, పిఎసిఎస్ కేంద్రాలు సమన్వయంతో రైతులు పండించిన పంటను కొనుగోలు చేసి రైతులకు మేలు చేసే విధంగా చూడాలని అన్నారు. ములుగు ప్రాంతంలో ధాన్యం రావడానికి కొంత ఆలస్యం అవుతున్నప్పటికి అధికారులు పకడ్బందీ ప్రణాళికతో సిద్ధంగా ఉండాలని సూచించారు. రాబోయే రోజుల్లో ములుగు ప్రాంతంలో అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏకకాలంలో ప్రారంభించడం జరుగుతుందని, త్వరలో రైతులకు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. అదే విధంగా ఎక్కడైతే గోదాం నిర్మాణం అవసరం ఉంటుందో రైతులు జిల్లా కలెక్టర్‌కు తెలియజేయాలని పేర్కొన్నారు.ములుగు ప్రాంతంలో ఉపాధి హామీ పథకం పనులలో భాగంగా రైతులకు ఉపయోగపడే పనులను చేసే దిశగా చూడాలని, చెక్ డ్యాంల నిర్మాణం వంటి పనులు చేయాలని అన్నారు. వీటి కోసం దాదాపు రాష్ట్ర వ్యాప్తంగా 1370 కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందని అన్నారు. ఐటిడిఏ నుంచి 50 కోట్ల రూపాయలను కేటాయించడం జరిగిందని, పంచాయతీ రాజ్ విభాగం నుంచి సీసీ రోడ్స్ నిర్మాణం వంటి పనులు గుర్తించడం జరిగిందని తెఇపారు. ఉపాధి హామీ పనులపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపెట్టాలని, గ్రామాలలోని ఉపాధి హామీ కూలీలకు పని దినాలు కల్పించడంతో పాటు పనులు అందరికి ఉపయోగపడే విధంగా చూసుకోవాలని, చేసే ప్రతి పని అందరికి ఉపయోగకరంగా ఉండాలని, పనుల విషయంలో నిధులు దుర్వినియోగం కాకుండా చూడాలని అన్నారు. ఉపాధి హామీ పథకం కూలీల జీవన ప్రమాణాలను పెంపొందించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు చేపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, డిసిఓ సర్దార్ సింగ్, పిఎస్‌సిఎస్ వైస్ చైర్మన్ రాజు, జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు బాదం ప్రవీణ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఝాన్సీరెడ్డిని పరామర్శించిన సీఎం రేవంత్‌రెడ్డి

పాలకుర్తి, నవంబరు 3 ప్రభాతవార్త :

పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డి గతనెల 3న మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణంలో ఓ షాపింగ్ మాల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనడంతో ప్రమాదవశాత్తు వేదిక కూలి కాలువిరిగి తీవ్రంగా గాయాలయ్యాయి. ఈసందర్భంగా హైదరాబాద్‌లోని ఆస్పత్రిలో చికిత్సపొందిన అనంతరం బంజారాహిల్స్‌లో తన స్వగృహంలో విశ్రాంతి పొందుతున్న ఝాన్సీరెడ్డిని సీఎం రేవంత్‌రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, హైదరబాద్ డీసీసీ అధ్యక్షులు రోహిన్ రెడ్డి వారి స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. ఈసందర్భంగా ఝాన్సీరెడ్డి ఆరోగ్యపరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. పాలకుర్తి నియోజకర్గం అభివృద్ధిలో ప్రధాన భూమిక పోషించాలని, త్వరగా కోలుకొని ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారంకోసం పాటుపడాలని ఆకాంక్షించారు.



# తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షలను ప్రభుత్వం నెరవేర్చాలి

## ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం

బాలసముద్రం, ప్రభాతవార్త, నవంబరు 03:

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం సామాన్య ప్రజలు తెగించి కొట్లాడేటట్లు ఉద్యమకారులు త్యాగపూరిత పోరాటం చేశారని, కార్మికులు, మహిళలు, విద్యార్థులు, సబ్బండవర్గాల వారు వీరోచిత పోరాటం చేశారని, అలాంటి ఉద్యమకారులకు తెలంగాణ ప్రభుత్వం మేలు చేయాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక రాష్ట్ర చైర్మన్ గోదుమల కుమారస్వామి అధ్యక్షతన ఆదివారం హనుమకొండ జిల్లా కేంద్రం పబ్లిక్‌గార్డెన్‌లో జరిగిన ఉద్యమకారుల గర్జనసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ ఆకాంక్షల కోసం ఉద్యమకారులు మరోపోరాటం చేయాలని, ఎలాంటి అబివృద్ధి జరగాలో ఉద్యమ శక్తులు ప్రభుత్వానికి సూచించాల్సిన సమయం ఆసన్నమైందని ఆయన అన్నారు. తెలంగాణ ఉద్యమచరిత్రను ఉద్యమంలో పాల్గొన్నవారే రాయాలని లేదంటే ఉద్యమంలో లేని వారు ఉద్యమ చరిత్రను తప్పుగా రాసే ప్రమాదం ఉందని, ఉద్యమకారులు ఐక్యంగా ముందుకు సాగితే వారి హక్కులు సులభంగా సాధించుకోవచ్చని, తెలంగాణ వనరులు తెలంగాణకు దక్కాలనే నినాదంతో ఉద్యమించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ ఉద్యమకారులు అంబటి శ్రీనివాస్, సాయిని నరేందర్, సోమ రాంమూర్తి, కొంద్రు నర్సింగరావు, జయసింగ్ రాథోడ్, సోమిడి అంజన్‌రావు, అనిక్‌సిద్దికి, డాక్టర్ శ్రీనివాస్‌లు మాట్లాడారు. తెలంగాణ సమాజ విముక్తి కోసం, స్వయం పాలన కోసం స్వార్ధ పూరిత పోరాటాలు చేసిన ఉద్యమకారులే కేసీఆర్ దృష్టపాలనకు చమరగీతం పాడారని ఉద్యమకారుల త్యాగాలను గుర్తించి వారిని అన్ని రకాలుగా ఆదుకుంటామని గడిచిన ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల నినాదంగా తెలిపిందని ప్రభుత్వం ఏర్పడి 11 నెలలు దాటినా ఉద్యమకారుల గురించి ఊసే లేకపోవడం వలన ఉద్యమకారులు మళ్లీ ఉద్యమబాట పట్టాల్సిన స్తితి ఏర్పడిందన్నారు. ఉద్యమకారులను గుర్తించడానికి స్వతంత్ర కమిటీలు వేయాలని, ఉద్యమంలో నష్టపోయిన వారికి ఉద్యోగాలు ఇవ్వాలని, స్తానిక సంస్తల్లో ఉద్యమకారులకు అవకాశం కల్పించాలఎని నామినేటెడ్ పదవుల్లో ఉద్యమకారులను నియమించాలఎని గత ప్రభుత్వం తొలగించిన 469 మందది ఆర్టీసీ ఉద్యోగస్తులను తిరిగి విదుల్లోకి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఉద్యమాల వల్ల ఏర్పడిన తెలంగాణలో ఉద్యమకారులను ఆదుకోవలసిన కనీస దర్మం పాలకులపై ఉందని వారు అన్నారు. రాష్ట్ర సాదన ఉద్యమంలో కీలకపాత్ర పోషించడంతో పాటు ఉద్యమపార్టీ అయిన టీఆర్ఎస్ పార్టీ గెలుపులో కూడా ఉద్యమకారుల కృషి ఉందని, అదికారం చేపట్టిన తరువాత ఉద్యమకారులను ఎనిర్లక్ష్యం చేసి మిగతా అన్ని వర్గాలకు మేలు చేసిందని, పోరాడిన వర్గాలకు జీవితాలను త్యాగం చేసిన వర్గాలకు జరిగిన మోసంగా త్యాగధనుల ఆత్మగౌరవంగా బీఆర్ఎస్ పాలనను చూడాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్, తెలంగాణ కళాకారులు బుల్లెట్ వెంకన్న, శరత్, ఇమానుయేల్, అశోక్, చంద్రకళ, గద్దర్ సాంబన్న, శివ, సునిల్, పూలక్కలు పాల్గొనగా వివిధ సంఘాల నాయకులు ఐతం నగేష్, రవీందర్, నయీం, అంజద్‌బేగ్, రాఘవేంద్రరావు, వెంగల్‌రెడ్డి పాల్గొన్నారు.



# గ్రామ పంచాయతీ ఎన్నికలపై.. ఆశావాహుల జోరు...!

### -పల్లెల్లో మొదలైన ఎన్నికల సందడి

### - ఇప్పటి నుంచే ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు తంటాలు

శాయంపేట, ప్రభాతవార్త, నవంబరు 03:

గ్రామపంచాయతీల ఎన్నికల గడువు సమీపిస్తుండడంతో ఆశావాహుల్లో జోరు కనిపిస్తోంది. ఎన్నికల నోటిఫికేషన్ ఎప్పుడు విడుదల చేస్తరో అనే టెన్షన్ ఆశావాహుల్లో రోజురోజుకు పెరుగుతోంది. గ్రామాలలోని ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు నానా పాట్లు పడుతున్నారు. గ్రామాలలో కులం, యువజన సంఘాల మద్దతు కూడగట్టుకునేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. ఎన్నికలలో విజయం సాధించేందుకు ఎంత ఖర్చయినా సిద్దమంటున్నారు. శాయంపేట మండలంలోని గ్రామాల్లో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై ప్రభుత్వం, ఎన్నికల కమిషన్ ఏ క్షణమైనా ప్రకటన చేయవచ్చన్న వార్తల నేపథ్యంలో మండలంలోని పలు గ్రామాల్లో ఎన్నికల్లో పోటీ చేయడంపై జోరుగా చర్చలు కొనసాగుతున్నాయి. ఇప్పటికే తాజా మాజీ సర్పంచులు పోటీ చేసేందుకు ఆసక్తిని ప్రదర్శిస్తుండగా ఆశావాహులు మాత్రం తాము పోటీ చేయనున్నామంటూ గ్రామాల్లో ప్రచారం చేసుకునేందుకు ఉవ్విళ్లూరుతున్నారు. శాయంపేట మండలంలో 24 గ్రామపంచాయతీలతో మొత్తం సుమారు 50 వేలకు పైన ఓటర్లు ఉన్నారు.




**- ప్రధాన నాయకుల కళ్లెం...**

తాము పోటీ చేసేందుకు పార్టీ పెద్దల అనుమతి ఉండాలంటూ ఆశావహులు వారిని కలిసి విన్నవించుకుంటున్నారు. తమ బలం నిరూపించుకునే ప్రయత్నాల్లో పోటీ పడుతున్నారు. తమ వద్దకు వచ్చే కార్యకర్తలను పార్టీల ముఖ్య నాయకులు మాత్రం సముదాయిస్తూ ఆశావాహుల జోరుకు కళ్లెం వేసేందుకు పలు విధాలా ప్రయత్నాలు చేస్తున్నారు. ఎన్నికల సమయంలో రిజర్వేషన్లు ప్రకటించిన సమయంలో వచ్చేసారి కూడా ఇవే రిజర్వేషన్లు ఉంటాయని ప్రకటించిన విషయం తెలిసిందే. మారిన స్థితిగతుల నేపథ్యంలో రిజర్వేషన్లు మారవచ్చుని, కులగణన చేస్తే కేటగిరీల వారీగా రిజర్వేషన్లు స్వల్పంగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయని పంచాయతీ స్థాయి నాయకులు చర్చించుకుంటున్నారు.

**- అభివృద్ధిపై గ్యారంటీ వాగ్దానాలు చేస్తూ...**

తమను గెలిపించుకుంటే గ్రామాలలో అభివృద్ధి చేస్తామంటూ గ్యారంటీల వాగ్దానాలతో ఆశావాహులు ప్రచారం చేసుకుంటున్నారు. ముఖ్యమైన నాయకులతో, పెద్ద మనుషులతో జోరుగా విందు సమావేశాలు చేసి అభివృద్ధిపై గ్యారంటీ వాగ్దానాలు చేస్తూ సర్పంచ్‌గా, వార్డు సభ్యుడిగా పోటీ చేసేందుకు సిద్దమవుతున్నారు. ఆశావాహులు తమ బలాబలాల అంచనాల్లో నిమగ్నమవుతున్నారు. మృతుల కుటుంబాలను పరామర్శించడం, సాయంత్రం వేళలో మద్యం పార్టీలు ఏర్పాట్లు చేస్తున్నారు. వీటివల్ల మనోడెవరు పరాయివాడెవరో తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నట్లుగా ఆశావాహులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. తమ తమ గ్రామాల్లో ఎన్నికల హడావిడి ప్రారంభమైందని, ప్రతి రోజు పార్టీలు గుట్టుగా నడుస్తున్నాయని, మరికొందరు ఆశావాహులతో పాటు గ్రామస్తులు చర్చించుకోవడం గమనార్హం.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రులు

### -ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులకు ఘనస్వాగతం

హనుమకొండ బ్యూరో, ప్రభాతవార్త :

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కొండా సురేఖ, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ధనసరి అనసూయ సీతక్కలు మడికొండకు చేరుకోగా హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు పి.ప్రావిణ్య, డాక్టర్ సత్యశారద, ఉమ్మడి జిల్లాకు చెందిన పలువురు ఎమ్మెల్యే, ఇతర ప్రజాప్రతినిదులు, తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి కుమార్తె డాక్టర్ నిఖితారెడ్డి–డాక్టర్ అవినాష్‌రెడ్డిల వివాహానికి హాజరయ్యేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులకు కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్యశారద పుష్పగుచ్చాలను అందించి స్వాగతం పలికారు. మడికొండలోని సత్యసాయి గార్డెన్స్‌లో నిర్వహించిన డాక్టర్ నిఖితారెడ్డి–డాక్టర్ అవినాష్‌రెడ్డిల వివాహ వేడుకకు హాజారైన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంతులు నూతన వధూవరులకు పుష్పగుచ్ఛాలను ఇచ్చి ఆశీర్వాదాలను అందించి శుభాకాంక్షలు తెలిపారు.

